


TGTEL/2026/A1889

# హైదరాబాద్ మిర్రర్

ప్రతి ఉదయం.. జన హృదయం

ఎడిటర్ & పబ్లిషర్ : మాకం గంగాధర్ సంపుటి : 01 సంచిక :73 శనివారం 13 జూన్ 2026 వేల : 5/-




Circulation : Hyderabad, Rangareddy, Nalgonda, Yadadri Bhuvanagiri, Suryapet, Mahabubnagar, Khammam, Nizamabad, Sangareddy, Adilabad

## యధాతథంగా సింగరేణి మెడికల్ బోర్డు పారదర్శకంగా, వివాదరహితంగా నిర్వహించండి

### అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి



**హైదరాబాద్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. త్వరలోనే సింగరేణి మెడికల్ బోర్డును యథావిధిగా ప్రారంభించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. మెడికల్ బోర్డును పారదర్శకంగా, వివాదరహితంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ బోర్డులో అక్రమాలు, మధ్యవర్తిత్వానికి తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కొత్త బొగ్గు బ్లాకులను సాధించి మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

2



### 4.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు

## భారీ ఊతం

- సమ్మక్క-సారక్క బ్యారేజ్‌కు మార్గం సుగమం
- ప్రాజెక్టు ఎన్ఓసీ కోసం తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక చొరవ
- అంతర్‌రాష్ట్ర సత్సంబంధాలతో ప్రాజెక్టు అనుమతులకు వేగం
- సర్వే ఖర్చుల కోసం రూ.9.883 కోట్లు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం
- ముంపు ప్రభావిత భూములకు చట్టబద్ధ పరిహారం చెల్లించేందుకు సిద్ధం
- రామప్ప-పాకాల లింక్ కాలువ ద్వారా అదనంగా 30 వేల ఎకరాలకు సాగునీరు
- దేవాదుల ఆయకట్టు స్థిరీకరణతో పాటు వందల గ్రామాలకు తాగునీటి ప్రయోజనం
- ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయితో మంత్రి ఉత్తమ్ భేటీ

**హైదరాబాద్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

గోదావరి నదిపై నిర్మించ తలపెట్టిన సమ్మక్క?సారక్క బ్యారేజ్ / సమ్మక్క సాగర్ ప్రాజెక్టు అనుమతుల సాధనలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ముందడుగు పడిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. గురువారం రాత్రి హైదరాబాద్‌కు వచ్చిన ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి తో హైదరాబాద్‌లోని పార్క్ హయత్‌లో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఘనంగా స్వాగతించారు.



## గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తెలంగాణ

### షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ సదస్సులో శ్రీధర్ బాబు

**హైదరాబాద్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ఎఫ్‌టీసీసీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ 2026' సదస్సుకు మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లాజిస్టిక్స్ రంగంలో భవిష్యత్ అవకాశాలపై సదస్సు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో కీలక రంగంగా లాజిస్టిక్స్‌ను ప్రభుత్వం గుర్తించిందన్నారు. లాజిస్టిక్స్ పాలసీ 2.0 ద్వారా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మెగా మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు, డ్రై పోర్టుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు.

2



2

## సర్ ప్రక్రియ .. ఓ భూతం లాంటిది

- చట్టం ముసుగులో దెబ్బకొట్టే యంత్రం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

ఎస్ఐఆర్ సర్ ఆనేది భయంకరమైన ఒక భూతమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభివర్ణించారు. చట్టం అనే ముసుగులో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దొంగ దారి ఎస్ఐఆర్ అని తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఏదులాపురంలో బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. అధికారులు ముందు ఓటు మ్యాపింగ్ చేస్తారని పేర్కొన్నారు.



### మీనాక్షి వ్యవహారంపై

## సిట్ వేయగలరా?

- ఉప్పందించిన కాంగ్రెస్ నేత ఎవరో గుర్తించండి
- రేవంత్‌కే ఫ్యూచర్ లేదు.. ఇక ఫ్యూచర్ సిటీ ఎక్కడ
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

2



### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పక్కా

## తెలంగాణ ద్రోహి

- శాంతిభద్రతల కారణంగానే పవన్ సభకు నిరాకరణ
- తెలంగాణలో ఎవరైనా రాజకీయం చేసుకోవచ్చు
- తెలంగాణ కోసం ఏ ఒక్క మంచి పని చేయలేదు
- కెటిఆర్ చెప్పినట్లల్లా ఢిల్లీలో డ్రామాలు ఆడుతున్నాడు
- హిట్లర్ ఆదర్శమని ఎవరైనా చెబుతారా
- మీనాక్షి సీట్ చోరీకి బిజెపి కుట్ర రాజకీయాలు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్
- ఢిల్లీలో కాంగ్రెస్ నేత రాహుల్‌తోనూ భేటీ


2

**న్యూఢిల్లీ,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

తెలంగాణకు వచ్చేందుకు.. వెళ్లేందుకు.. పోటీ చేసేందుకు.. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరు ఎక్కడైనా రావచ్చు..పోవచ్చన్నారు. ఇందుకు పవన్ కళ్యాణ్ అతీతుడు కాదన్నారు. న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే.. పవన్ కల్యాణ్‌పై తమ మంత్రులు మాట్లాడారన్నారు. తెలంగాణకు వచ్చివెళ్లేందుకు.. పోటీ చేసేందుకు పవన్‌కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే పవన్ విషయంలో మా మంత్రులు స్పందించారు. శాంతిభద్రతల కారణంతోనే ఆయన సభకు అనుమతి ఇవ్వలేదు.


## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకోం

- కఠినంగా వ్యవహరిస్తామని సిఎం సువేందు హెచ్చరిక



**కోల్‌కతా,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ విధ్వంసం, హింస, పోలీసులపై దాడులకు పాల్పడేవారిని ఉపేక్షించ బోమని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి గట్టి హెచ్చరిక చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఆటంకం కలిగించే ఏ ఒక్కరినీ విడిచిపెట్టేది లేదని, కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. అలాంటి ఘటనలు పునరావృతమైతే తనకంటే చెడ్డవాడు ఎవరూ ఉండరని హెచ్చరించారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న తరుణంలో రాష్ట్ర బీజేపీ ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడుతూ, తమ ప్రభుత్వ ప్రాధాన్యతా క్రమాల్లో శాంతిభద్రతల పరిరక్షణ అత్యంత కీలకమని చెప్పారు. సంఘ విద్రోహ శక్తులను ప్రభుత్వం అనుమతించే ప్రసక్తేలేదని, విధ్వంసకాండకు పాల్పడినా, చట్టాన్ని సవాలు చేసినా తీవ్ర పరిణామాలు తప్పవని అన్నారు.



### పాశ్చాత్య దేశాల

## ద్వంద్వ ప్రమాణాలు

- రష్యాతో చమురు కోనుగోళ్లను సమర్థించిన జైశంకర్
- అమెరికా సుంకాల విధింపులో నైతికత లేదన్న మంత్రి

**న్యూఢిల్లీ,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

పాశ్చాత్య దేశాల ద్వంద్వ ప్రమాణాలపై భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ తాజాగా విమర్శలు గుప్పించారు. రష్యా చమురును కొనుగోలు చేయమని 2022లో అమెరికా భారత్‌ను అభ్యర్థించిందని చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల స్థిరీకరణ దిశగా రష్యా చమురు కొనుగోలు చేయాలని యూఎస్ చెప్పిందని అన్నారు. ఫిన్‌లాండ్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు.

2

### ప్రజలు ఆమోదిస్తేనే

## పొలిటికల్ ఎంట్రీ



నటుడు రాఘవ లారెన్స్ పోస్ట్

**చెన్నై,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

ప్రముఖ నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ తన రాజకీయ ప్రవేశంపై మరోమారు స్పష్టత ఇచ్చారు. ప్రజలు ఆమోదిస్తేనే తాను రాజకీయాల్లోకి వస్తానని స్పష్టం చేశారు. ప్రజలు కాదంటే రాజకీయాలకు దూరంగా ఉంటానని అన్నారు. శుక్రవారం తన ఎక్స్ ఖాతాలో రాఘవ లారెన్స్ ఓ వీడియో పోస్టు చేశారు. ఆ వీడియోలో తన రాజకీయ భవిష్యత్ గురించి వివరించి చెప్పారు.



### చిన్నారి ఆర్యాంశ్‌కు

## సిఎం రేవంత్ అండ

### అవసరమైన ఖర్చు భరిస్తామని హామీ

**హైదరాబాద్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

స్పైనల్ మస్కులర్ అట్రోఫీ టైప్–2తో బాధపడుతున్న బేబీ ఆర్యాంశ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలిచారు. చిన్నారికి ఉత్తమ వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆర్యాంశ్ చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ నిధుల నుంచి సహాయం అందిస్తామని చెప్పారు. తెలంగాణకు చెందిన ఏడాది వయసున్న ఆర్యాంశ్ ప్రాణాలను కాపాడేందుకు ఇంజెక్షన్‌కు రూ. 1.5 కోట్లు అవసరం.

2

## పాశ్చాత్య దేశాల
# ద్వంద్వ ప్రమాణాలు

మొదటిపేజీ తరువాయి

రష్యా తమకు స్థిరమైన సరఫరాదారుగా ఉందని కూడా మంత్రి జైశంకర్ తెలిపారు. యూఎస్ మాత్రం పరస్పర విరుద్ధ విధానాలను అవలంబించిందని అన్నారు. యూఎస్ నిర్ణయాలకు నైతిక ప్రాముఖ్యాన్ని ఆపాదించాల్సిన అవసరం లేదని కూడా అభిప్రాయపడ్డారు. అప్పట్లో అమెరికా భారత్‌ను ప్రత్యేకంగా అభ్యర్థించింది. చమురు మార్కెట్ స్థిరత్వం కోసం రష్యా చమురును కొనుగోలు చేయాలని చెప్పింది. ముడి చమురు ధరల లభ్యత, ధరల ఆధారంగా మేము కొనుగోళ్లు చేస్తాము' అని మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. రష్యా విషయంలో భారత్ మరీ ఉదారంగా వ్యవహరిస్తూ ముడి చమురు కొనుగోలు చేస్తోందన్న ఒక విలేకరి ఆరోపణపై మంత్రి ఈ మేరకు స్పందించారు. ఆ సమయంలో మార్కెట్‌లో ముడి చమురులో అధిక భాగం రష్యాకు చెందినదేనని అన్నారు. భారత్‌కు ఎంతోకాలంగా ముడి చమురును సరఫరా చేస్తున్న పశ్చిమాసియా దేశాల క్రూడాయిల్ ను ఐరోపా దేశాలు ఎక్కువగా కొనుగోలు చేసేవని చెప్పారు. ఆ పరిస్థితుల్లో తాము తమ దిశను మార్చుకోవాల్సి వచ్చిందని వివరించారు. రష్యా చమురును కొనుగోలు చేస్తున్నామని మొదట సుంకాలు విధించారు. ఆ తరువాత మళ్లీ వాటిని సడలించారు. కాబట్టి, ఇక్కడ ఏదో గొప్ప సైద్ధాంతిక ప్రాతిపదిక ఉన్నట్టు భావించకూడదు. ఇది నైతికతకు సంబంధించిన అంశంగా పరిగణించడం అనవసరం అని మంత్రి జైశంకర్ తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా రష్యా విషయంలో భారత్ అనుసరిస్తోన్న విధానంపై ఐరోపా దేశాలు చేస్తోన్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. రష్యా చమురు కొంటున్నందుకు తమను ప్రశ్నిస్తోన్న ఆ దేశాలు విక్రయించిన ఆయుధాలతో ప్రత్యర్థులు భారత్‌పై దాడులకు ఉపయోగించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈసందర్భంగా భారత్ దేశ ఇంధన ఎంపికలను ఆయన సమర్థించారు. అంతర్జాతీయ ఇంధన మార్కెట్లను స్థిరీకరించేందుకు అమెరికానే రష్యా చమురు కొనుగోలు చేయమని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైన దగ్గరినుంచి రష్యాతో భారత్ మరీ సానుకూలంగా వ్యవహరిస్తోందని, ఆ దేశ చమురుపై అతిగా ఆధారపడుతోందని ఈ చర్చలో మంత్రికి ప్రశ్న ఎదురైంది. దానికి మంత్రి సూటిగా బదులిచ్చారు. భారతదేశ ప్రత్యర్థులకు ఐరోపా దేశాలు ఆయుధాలు అమ్మిన విషయాన్ని గుర్తుచేసి, స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. భారత్ తయారుచేసిన ఆయుధాలతో ఏ ఐరోపా దేశం పైనా దాడి జరగలేదు. ఐరోపా ఆయుధాల విషయంలో కూడా నేను అలా చెప్పగలిగితే బాగుండేది. ఐరోపా ఆయుధాలు అమ్మింది. వాటిని భారత్‌పై దాడి చేయడానికి ఉపయోగించారు. ఇప్పుడే కాదు.. కొన్నేళ్లుగా అలా జరుగుతోంది. ఐరోపాను ప్రమాదంలో పడేసే పని ఏదీ భారతీయులు చేయలేదని పేర్కొన్నారు. అలాగే రష్యా చమురు విషయంలో భారత విధానంపై మరోసారి స్పష్టత ఇచ్చారు. ఇక్కడ నేను రెండు విషయాలు గమనించాను. మేం ధర, లభ్యత ఆధారంగా చమురు కొనుగోలు చేస్తాం. ఆవిధంగా చూసుకుంటే.. అప్పుడు మార్కెట్లో లభించే చమురులో అధికభాగం రష్యాకు చెందినదే. మరోవైపు మాకు ఎప్పటినుంచో చమురు సరఫరా చేసే పశ్చిమాసియా నుంచి అప్పుడు ఐరోపా చమురు కొనుగోలు చేసింది. ఈ పరిణామాల ఆధారంగానే మేం నిర్ణయాలు తీసుకున్నాం అని మంత్రి జైశంకర్ వెల్లడించారు. ఆంక్షలు, వాణిజ్యం, ఇంధన భద్రత విషయంలో పశ్చిమదేశాల విధానాలలో ఉన్న వైరుధ్యాలను ప్రశ్నించారు. పక్షపాత ధోరణితో వ్యవహరించడాన్ని ఆయన తప్పుపట్టారు. జాతీయ ప్రయోజనాలు, ఇంధన భద్రత, ఆర్థిక అంశాల ఆధారంగానే భారత ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలు ఉంటాయని స్పష్టంచేశారు.

మొదటిపేజీ తరువాయి

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే
# ఊరుకోం

అలాంటి ఘటనలు పునరావృతమైతే తనకంటే చెడ్డవాడు ఉండడని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని సంఘటనలు చోటుచేసుకున్నాయని, వాటి వ్యవహారంలో చాలా కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. పార్క్ సర్కస్, ఆసన్‌సోల్‌లో చెదురుమదురు ఘటనలు చోటుచేసుకున్నా మొత్తంగా చూస్తే శాంతిభద్రతల పరిస్థితి చాలామటుకు అదుపులోనే ఉందన్నారు. మోదీ నాయకత్వం, గైడెన్స్‌లో డబుల్ ఇంజన్ ప్రభుత్వం స్వల్ప వ్యవధిలోనే కొన్ని పనులు పూర్తి చేసిందని అన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వ ప్రయోజనాలు ఇప్పటికే ప్రజలకు అందడం మొదలైందని, రాబోయే రోజుల్లో ప్రజలకు మరిన్ని ప్రయోజనాలు చేకూరుతాయని చెప్పారు. సరిహద్దుల్లో బోర్డర్ మేనేజిమెంట్, సెక్యూరిటీ ప్రాజెక్టుల కోసం బీఎస్ఎఫ్‌కు భూములు అప్పగించామని, ఈ పక్రియ కొనసాగుతుందని చెప్పారు. చికెన్ నెక్ కారిడార్‌కు ఆనుకున్న ప్రాంతాల్లో ఫెన్సింగ్ పనులు మొదలయ్యాయని చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పక్కా
# తెలంగాణ ద్రోహి

ఏపీలో చాలాసార్లు జగన్ సభలకు అనుమతి ఇవ్వలేదు. ఎందుకు అనుమతి ఇవ్వలేదో పవన్‌కల్యాణ్ చెప్పాలన్నారు. తనకు హిట్లర్ ఆదర్శం అని తానెప్పుడూ చెప్పలేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఉన్నవారు ఎవరైనా.. హిట్లర్ తమకు ఆదర్శం అని చెబుతారా? అని ప్రశ్నించారు. పార్టీ అధిష్ఠానంతో జరిగిన సమావేశంలో మంత్రివర్గ విస్తరణపై చర్చ జరగలేదని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన భేటీలో తనను ఆయనే కౌగిలించుకున్నారని .. తాను కౌగిలించుకోలేదని సీఎం రేవంత్ వెల్లడించారు. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాటిస్తున్నారని విమర్శించారు. పలు ప్రాజెక్టులకు నిధులు విడుదల కాకపోవడానికి కిషన్‌రెడ్డే కారణమని మరోమారు కుండబద్దలు కొట్టారు. రీజినల్ రింగ్ రోడ్డుకు కూడా కిషన్‌రెడ్డి అడ్డుపడ్డారని గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి కోసం మహారాష్ట్ర సీఎంతో కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తెలంగాణ కోసం ప్రధానితో ఒక్కసారైనా మాట్లాడారా అని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎక్కడైనా తెలంగాణకు అనుకూలంగా మాట్లాడినట్లు నిరూపించాలన్నారు. ఎవరి వద్ద వ్యతిరేకంగా మాట్లాడారో వాళ్లే నాకు చెప్పారు. పోలవరం కోసం 5 మండలాలను ఏపీలో కలిపారు. అదేరీతిలో తెలంగాణ కోసం మహారాష్ట్ర నుంచి 1500 ఎకరాలు సాధించలేరా?మహారాష్ట్రను ఒప్పించే వరకు క్యాబినెట్ సమావేశానికి రానని కిషన్‌రెడ్డి, రాజీనామా చేస్తామని 8 మంది భాజపా ఎంపీలు చెప్పలేరా?ఆ పార్టీ ఎంపీలు గట్టిగా అడిగితే రాష్ట్రానికి నిధులు వస్తాయి కదా! రీజినల్ రింగ్ రోడ్డు ను కూడా కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారు. కేటీఆర్ చెప్పినట్లు కిషన్‌రెడ్డి డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. గాడ్సేనే కాదు.. కిమ్‌ను కూడా బీజేపీ ఆదర్శంగా తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. బీజేపీకి తెలిసింది ఓట్ చోరీ.. లేకపోతే సీట్ చోరీ అని ఎద్దేవా చేశారు. మధ్యప్రదేశ్‌లో సంఖ్యాబలం లేకపోయినా మూడో అభ్యర్థిని నిలబెట్టినప్పుడే బీజేపీ దుర్బుద్ధి బయటపడిందన్నారు. మీనాక్షి నామినేషన్ తిరస్కరణ అప్రజాస్వామిక చర్య అని అభివర్ణించారు. ఆమె నామినేషన్ తిరస్కరణ అత్యంత బాధాకరమన్నారు. మీనాక్షి నటరాజన్‌పై అసలు కేసే లేదని స్పష్టం చేశారు. మహిళా వ్యతిరేకి బీజేపీ అని సీఎం రేవంత్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ వ్యవహారంలో రిటర్నింగ్ అధికారి (ఆర్వో) భాజపా కార్యకర్తలా వ్యవహరించారని విమర్శించారు. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌ను భాజపా ఆదర్శంగా తీసుకుందని.. ఆ పార్టీ నేతలు ఆయనలా ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఉత్తర కొరియాలోనూ ఎన్నికలు జరుగుతాయని, ఫలితాలు మాత్రం అధ్యక్షుడు చెప్పిన విధంగా వస్తాయన్నారు. ఇదిలావుంటే ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌తో సిఎం రేవంత్ భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగానే అయనను కలిసినట్లు తెలిసింది.

## ప్రజలు ఆమోదిస్తేనే
# పొలిటికల్ ఎంట్రీ

తుది నిర్ణయాన్ని ప్రజలకే వదిలేశారు. పొలిటికల్ ఎంట్రీపై త్వరలో ప్రకటన చేస్తానని చెప్పారు. లారెన్స్ తన పోస్టులో.. 'ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా.. మీ బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించండి. ఈ వీడియో చూసిన తర్వాత, దయచేసి మీ సలహాలను, మార్గదర్శకత్వాన్ని కామెంట్స్ రూపంలో పంచుకోండి. మీరు 'వద్దు' అని చెబితే.. నేను రాజకీయాల్లోకి రాను. సమాజానికి నా నిస్వార్థ సేవను ఇలాగే కొనసాగిస్తాను. కానీ మీరు 'అవును' అని చెబితే.. మీ అందరి ఆశీస్సులతో ఈ రాజకీయ ప్రయాణాన్ని ఎప్పుడు, ఎవరితో కలిసి ప్రారంభించాలో నిర్ణయించుకుంటాను' అని పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## చిన్నారి ఆర్యాంశ్‌కు
# సిఎం రేవంత్ అండ

జూన్ 20లోపు ఇంజెక్షన్ స్లాట్‌ను బుక్ చేసుకోవాలని, జులై నెలాఖరులోగా చికిత్స పూర్తిచేయాలని ఆస్పత్రి యాజమాన్యం తెలిపింది. దీంతో ప్రజల సహకారంతో ఇప్పటివరకు రూ.75 లక్షలను తల్లిదండ్రులు సేకరించారు. మరో రూ.75 లక్షలు కావాల్సి ఉండగా.. ఆ నిధుల సమీకరణకు ప్రభుత్వ సాయంపై ఆశలు పెట్టుకున్నారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి, కావాల్సిన నిధులపై యూట్యూబర్ ఆదిరెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆదిరెడ్డి పోస్ట్‌కు సీఎం వెంటనే స్పందించారు. 'చిన్నారికి ఉత్తమ చికిత్స అందేలా చేస్తాం. సీఎంఆర్ఎఫ్ అధికారులు.. ఆ చిన్నారి తల్లిదండ్రులను సంప్రదిస్తారు. ఆర్యాంశ్ పూర్తిగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా' అని ఎక్స్‌లో రేవంత్ పోస్ట్ చేశారు. సీఎం ఆదేశాలతో సీఎంఆర్ఎఫ్ అధికారులు తక్షణమే చిన్నారి ఆర్యాంశ్ తల్లిదండ్రులను సంప్రదించనున్నారు.

మొదటిపేజీ తరువాయి

## గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా
# తెలంగాణ

బాండెడ్ వేర్ హౌజింగ్ లాజిస్టిక్ పార్కుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఏఐ సైబర్ సెక్యూరిటీ మెషీన్ లెర్నింగ్ వినియోగానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. లాజిస్టిక్స్ రంగానికి అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను తయారు చేయడంపైనా ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని హామీ మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

మొదటిపేజీ తరువాయి

# సర్ ప్రక్రియ ..
# ఓ భూతం లాంటిది

గ్రామంలో ఓట్లు తొలగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలంటూ బూత్ లెవల్ ఏజంట్లకు ఆయన స్పష్టం చేశారు. వివిధ కారణాలతో ఓట్లు తొలగిస్తారని బూత్ లెవల్ ఏజంట్లను అప్రమత్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రాంతాల్లో ఓటర్ లిస్టు పేరుతో ఓట్లు తొలగిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ ద్వారా రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలను కేంద్రం ఓడించిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఓట్ల తొలగింపును తిప్పి కొట్టాల్సిన బాధ్యత బీఎల్ఏలదేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న అభిమానం కాపాడుకుంటే చాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ లబ్ది పొందాలని చూస్తే.. దానిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలి?పారు. రాజ్యసభ అభ్యర్థిగా మీనాక్షి నటరాజన్‌కు టికెట్ ఇస్తే బీజేపీ గెలవదని తెలిసి కూడా ఆ పార్టీ అభ్యర్థిని పెట్టిందని చెప్పారు. తెలంగాణాలో ఎఫ్ఐఆర్ ఉందని అన్యాయంగా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఇంతకు ముందు ఓట్లు దొంగిలించారని.. ఇప్పుడు సీట్లు దొంగిలించారని బీజేపీ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. సీబీఐ, ఈడీ పేరుతో గెలిచిన వారిని.. వారి వైపు తిప్పుకునేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చూస్తుందని మండిపడ్డారు. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి మనమందరం అండగా ఉండాలని పార్టీ శ్రేణులకు మంత్రి పొంగులేటి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కుట్రలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుడిలా కష్టపడి ఓటు పోగొట్టకుండా జాగ్రత్త పడాలని బీఎల్ఏలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.

మొదటిపేజీ తరువాయి

# మీనాక్షి వ్యవహారంపై సిట్ వేయగలరా?

### ఉప్పందించిన కాంగ్రెస్ నేత ఎవరో గుర్తించండి
### రేవంత్‌కే ఫ్యూచర్ లేదు..ఇక ఫ్యూచర్ సిటీ ఎక్కడ
### మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిదానికి సిట్ వేస్తుంది కదా.. ఆ పార్టీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ అంశంపైన కూడా సిట్ వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మీనాక్షి నటరాజన్‌ను రాజ్యసభకు వెళ్లకుండా అడ్డుకున్న అంశంపై ఆయన స్పందించారు. బీజేపీలో ఎవరికి ఫ్రెండ్స్ ఉన్నారో మీనాక్షి నటరాజన్ అంటే ఎవరికి కోపం ఉందో వాళ్లే కేసు గురించి ఎన్నికల కమిషన్‌కు చెప్పి ఉంటారన్నారు. మీడియాతో కేటీఆర్ చిట్ చాట్‌లో తన అభిప్రాయాలను వెల్లడించారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న 'బ్లాక్ షీప్' ఎవరో కనుక్కోవాలి. కాంగ్రెస్ పార్టీ అంటేనే కంపు. అలాంటి కాంగ్రెస్ కంపులో ద్రోహాల పార్టీ అంశంలో మమ్మల్ని ఎందుకు లాగుతున్నారు? మీనాక్షి నటరాజన్ అంటే పడని వారే ఈ పని చేశారు. మీనాక్షి నటరాజన్‌కి తెలంగాణ కాంగ్రెస్‌లో ఎవరు వ్యతిరేకులో ప్రజలందరికీ తెలుసన్నారు. ముమ్మాటికీ ఆయన చేసిన పనినే ఇది. కాంగ్రెస్ పార్టీనే కుట్రలు చేసుకొని అందులో ప్రతిపక్షాలను ఎందుకు లాగుతున్నారో తెలుసుకోవాలి. కాంగ్రెస్ పార్టీలో పదవులు, డబ్బులకే వస్తున్నాయని షబ్బీర్ అలీ చెప్పినందుకు అభినందనలు. షబ్బీర్ అలీ ఇప్పటికైనా ఉన్న వాస్తవాన్ని ప్రజల ముందు గట్టిగా చెప్పారు. అసలు గతంలో పీసీసీ పదవిని పైసలకు అమ్ముకున్నది కాంగ్రెస్ పార్టీనే కదా! ఆ తర్వాత ముఖ్యమంత్రి పదవిని కూడా డబ్బులకే అమ్ముకున్నదని ఆరోపించారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి కూడా డబ్బులు పెట్టి పదవి కొనుక్కున్న వ్యక్తే కదా! రేవంత్ రెడ్డి పేమెంట్ కోటా సీటు అన్న విషయం అందరికీ తెలుసు. ప్రతి నెలా డబ్బుల మూట పంపితేనే ఆయన పదవి ఉంటుంది. రేవంత్ రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు, రెన్యూవల్ సీఎం అని అందరికీ తెలుసు. కాబట్టి, షబ్బీర్ అలీ చెప్పిన మాటలు ముమ్మాటికీ వాస్తవమన్నారు. ఎయిర్ పోర్టు మెట్రో పూర్తయితే ఇంత ట్రాఫిక్ ఉండదు, కానీ ఆ ప్రాజెక్టు రేవంత్ రెడ్డి ఆపేశాడని ఆరోపించారు. ఉన్న నగరాన్ని గాలికి వదిలేసి ఫ్యూచర్ సిటీ అనడం ఏంటి? సీఎం రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ అని ఊహల్లో బతుకుతున్నాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌ను మరింతగా అభివృద్ధి చేస్తే సరిపోతుందన్నారు. రేవంత్ రెడ్డికే ఫ్యూచర్ లేదు ఇంకా ఫ్యూచర్ సిటీ ఎంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ అసమర్ద పాలనతో రాష్ట్రం 40 ఏండ్లు వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్నటి ఒక్క వర్షానికే నగరం చెరువులను తలపించిందన్నారు. దీనికి రేవంత్ రెడ్డి చేతకాని తనమే కారణమన్నారు. ఎక్కడో ఒకచోటు ఒకటి రెండు చెరువులు బాగు చేసి గొప్పలు చెప్పుకుంటున్నరు. కానీ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వందల చెరువులను సుందరీకరించామని గుర్తు చేశారు. ఇకనైనా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. జులైలో కేంద్రం మళ్లీ డీలిమిటేషన్ బిల్లు తెస్తుందని మాకు సమాచారం ఉందన్నారు. దేశం మొత్తం కాకున్నా.. తెలంగాణ, ఏపీలో నియోజకవర్గాల సంఖ్య పెంచాలన్నారు. జమిలి ఎన్నికల విషయంలో ఏం జరుగుతుందో చూడాలి. డీలిమిటేషన్లో దక్షిణాదికి ఉన్న 24 శాతం వాటా తగ్గితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలను శిక్షిస్తామంటే ఎలా? దేశాభివృద్ధికి దోహదపడే రాష్ట్రాలకు అన్యాయం చేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు.

మొదటిపేజీ తరువాయి

# నిర్వహించండి

అర్హులైన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శనివారం మంచిర్యాలలో 335 మంది వారసులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. సింగరేణిలో మారుపేర్ల సమస్య పరిష్కారానికి న్యాయ నిపుణుల సలహాలతో ముందుకు సాగుతున్నామని భట్టి చెప్పారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణిలో మొత్తం 2,657 ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. ఇందులో 2,102 కారుణ్య నియామకాలు, 555 ప్రత్యక్ష ఉద్యోగాల భర్తీ చేశామన్నారు. కారుణ్య నియామకాల కోసం వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచినట్లు వెల్లడించారు. 40 వేల మంది సింగరేణి ఉద్యోగులకు రూ.1.25 కోట్ల ప్రమాద బీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు. ఉద్యోగుల కోసం రూ.10 లక్షల ఉచిత సహజ మరణ బీమా అమలు చేస్తున్నామని వెల్లడించారు. కాంట్రాక్టు కార్మికులకు రూ.40 లక్షల ప్రమాద బీమాతో పాటు బోనస్ చెల్లిస్తున్నామని డిప్యూటీ సీఎం చెప్పారు. గత రెండేళ్లలో సింగరేణి కార్మికులకు రూ.1,500 కోట్ల లాభాల వాటాను పంపిణీ చేసినట్లు తెలిపారు. సింగరేణి ఆస్పత్రులను ఆధునికీకరిస్తున్నామని, గోదావరిఖనిలో అత్యాధునిక క్యాథ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

## 4.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు
# భారీ ఊతం

హైదరాబాద్,జూన్12(హైదరాబాద్ మిర్రర్): గోదావరి నదిపై నిర్మించ తలపెట్టిన సమ్మక్క?సారక్క బ్యారేజ్ / సమ్మక్క సాగర్ ప్రాజెక్టు అనుమతుల సాధనలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ముందడుగు పడిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. గురువారం రాత్రి హైదరాబాద్‌కు వచ్చిన ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి తో హైదరాబాద్‌లోని పార్క్ హయత్‌లో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఘనంగా స్వాగతించారు. అనంతరం రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇంజినీరింగ్ అధికారుల బృందంతో కలిసి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రితో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఛత్తీస్‌గఢ్?తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన సమ్మక్క?సారక్క ప్రాజెక్టుపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను కేంద్ర జల సంఘం తుది పరిశీలనకు తీసుకెళ్లేందుకు అవసరమైన అభ్యంతర రహిత పత్రం, ఎన్‌ఓసీ జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం తరపున మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారిక విజ్ఞాపన పత్రాన్ని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రికి సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి జలాల వినియోగం, పెండింగ్ నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి, రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత కల్పించడం వంటి అంశాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సమ్మక్క?సారక్క బ్యారేజ్ తెలంగాణ రైతాంగానికి అత్యంత కీలకమైన ప్రాజెక్టు అని ఆయన వివరించారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి గారు తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించారని, అంశాన్ని సానుభూతితో పరిశీలిస్తామని హామీ ఇచ్చారని మంత్రి తెలిపారు. ఈ పరిణామం సమ్మక్క-సారక్క ప్రాజెక్టు అనుమతుల పక్రియలో కీలక మలుపుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర జల సంఘంలోని అంతర్‌రాష్ట్ర వ్యవహారాల డైరెక్టరేట్ మినహా మిగతా అన్ని ప్రధాన డైరెక్టరేట్ల నుంచి ప్రాజెక్టుకు ఇప్పటికే అనుమతులు లభించాయని మంత్రి వెల్లడించారు. ఎన్‌ఓసీ లేకపోవడం వల్ల మాత్రమే డీపీఆర్ తుది పరిశీలన నిలిచిపోయిన విషయాన్ని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్టు ముంపు, బ్యాక్‌వాటర్ ప్రభావిత ప్రాంతాలపై ఇరు రాష్ట్రాల ఇంజినీర్లు ఇప్పటికే సంయుక్త సర్వే నిర్వహించారని మంత్రి తెలిపారు. మరింత ఖచ్చితమైన సర్వే కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందించిందన్నారు. సర్వే ఖర్చుల కోసం రూ.9.883 కోట్లను 2026 ఏప్రిల్‌లో ఛత్తీస్‌గఢ్ జలవనరుల శాఖకు విడుదల చేసినట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం బీజాపూర్ జిల్లాలో సర్వే పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ముంపు లేదా బ్యాక్‌వాటర్ ప్రభావిత భూములు గుర్తించిన పక్షంలో చట్టబద్ధంగా పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. అవసరమైతే పరిహార మొత్తాన్ని ముందుగానే డిపాజిట్ చేసేందుకు కూడా తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు. సమ్మక్క,సారక్క ప్రాజెక్టు మూలాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పీవీ నరసింహారావు కంఠనపల్లి సుజల స్రవంతి పథకంలో ఉన్నాయని మంత్రి వివరించారు. గోదావరి నదిపై కంఠనపల్లి వద్ద బ్యారేజ్ నిర్మించి ఎస్సారెస్పీ స్టేజ్?2 ఆయకట్టును స్థిరీకరించడం లక్ష్యంగా ఈ ప్రాజెక్టు రూపొందించబడిందన్నారు. 2009 ఫిబ్రవరి 10న జారీ చేసిన జీఓ ఎంఎస్ నెం.27 ద్వారా ప్రాజెక్టుకు పరిపాలనా అనుమతి లభించిందని, 2012 మార్చి 2న కేంద్ర జల సంఘం డీపీఆర్ తయారీకి సూత్రప్రాయ అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీటిపారుదలరంగ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రాజెక్టును పునఃరూపకల్పన చేశారని మంత్రి తెలిపారు. సాంకేతిక అధ్యయనాల అనంతరం బ్యారేజ్‌ను ములుగు జిల్లాలోని తూపాకులగూడెం వద్ద నిర్మించడం సాంకేతికంగా, ఆర్థికంగా మరింత ప్రయోజనకరమని తేలిందన్నారు. ఈ మార్పుతో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ముంపు ప్రభావం గణనీయంగా తగ్గిందని వివరించారు. సమ్మక్క-సారక్క బ్యారేజ్ ద్వారా గోదావరి నుంచి 46.96 టీఎంసీల నీటిని మళ్లించి ఎస్సారెస్పీ స్టేజ్?2 కింద 4.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించనున్నట్లు మంత్రి తెలిపారు.

## పుట్టినరోజు వేడుకను సేవా కార్యక్రమంగా మార్చిన పి.వి.బి. రెడ్డి

### ఆనంద నిలయానికి

### రూ.10 వేల విలువైన నిత్యావసర సరుకుల విరాళం

**మంచిర్యాల,జూన్ 12 (హైదరాబాద్ మిర్రర్ )**

మంచిర్యాలకు చెందిన రిటైర్డ్ ఎల్ఐసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పి.వి.బి.రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆనంద నిలయం అనాథ పిల్లల మరియు వృద్ధుల ఆశ్రమం నిర్వహణ కోసం రూ.10,000 విలువైన నిత్యావసర సరుకులను విరాళంగా అందజేశారు.ఈ నిత్యావసర సరుకులను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి కి అందించారు.ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ,తన పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమంగా మార్చి ఆనంద నిలయానికి నిత్యావసర సరుకులను విరాళంగా అందించిన పి.వి.బి.రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.సమాజంలో ఆపన్నహస్తం అందించే ఇటువంటి సేవా కార్యక్రమాలు ఇతరులకు సైతం స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రటరీ చందూరి మహేందర్,ఆనంద నిలయంలోని వృద్ధులు పాల్గొన్నారు.




## తహసిల్దార్ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

**కూకట్ పల్లి, జూన్ 12 (హైదరాబాద్ మిర్రర్) :**

కూకట్ పల్లి నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అశోక్ కుమార్ నీ వెంకటేశ్వర నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఇతర నాయకులతో కలిసి శాలువతో సత్కరించి పూల ఓకే అందించారు. ఈ సందర్భంగా కాలనీలోని పలు సమస్యలు శ్రీధర్ రెడ్డి ఆయనకు వివరించారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి తో పాటు కాలనీలోని సీనియర్ నాయకులు ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.



## పకడ్బందీగా నీట్ రీ ఎగ్జామ్

### నిజామాబాద్

### ఇన్‌చార్జి సీపీ రాజేష్ చంద్ర

**నిజామాబాద్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 21న రీ-ఎగ్జామినేషన్ ఆఫ్ నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్, నీట్ యూజీ-2026 నిర్వహిస్తున్నట్లు కామారెడ్డి ఎస్పీ, నిజామాబాద్ ఇన్‌చార్జి సీపీ రాజేష్ చంద్ర తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎగ్జామ్ సెంటర్స్ వద్ద పోలీసులు అవసరమైన భద్రత చర్యలు చేపట్టనున్నట్లుగా పేర్కొన్నారు. అందుకోసం కమిషనరేట్ పరిధిలో ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద, పరిసర ప్రాంతాల్లో 21న ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు 163 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. నిజామాబాద్ గవర్నమెంట్ గిరిరాజ్ కాలేజ్ పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12, మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రెండు షిఫ్టులుగా పరీక్షలు ఉంటాయని తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాప్స్ మూసి ఉంచాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఉంటుందని, సెంటర్ల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంటుందని, గుంపులుగుంపులుగా తిరగవద్దని చెప్పారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జి సీపీ రాజేష్ చంద్ర హెచ్చరించారు..

## సెంట్రింగ్ అసోసియేషన్ తాపీ మేస్త్రీలను అవమానపరిచే విధంగా

# వాక్యాలు చేయడం సరికాదు

- తాపీ మేస్త్రిని హఠావ్...సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ కు బచావో అన్న నినాదాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి
- తాపీ మేస్త్రీలకు సెంట్రింగ్ మేస్త్రీలు బహిరంగ క్షమాపణ చెప్పాలి
- క్షమాపణ చెప్పేంతవరకు భవన నిర్మాణ పనులకు వెళ్లే ప్రసక్తే లేదు
- ర్యాలీ, నిరసన తెలిపిన భవన నిర్మాణ కార్మికులు

**కూకట్ పల్లి, జూన్ 12 (హైదరాబాద్ మిర్రర్) :**

మే 16న సెంట్రింగ్ కాంట్రాక్ట్స్ కార్మికులు పనులు బందు పెట్టి తాపీ మేస్త్రిని హఠావ్ కాంట్రాక్టర్స్ కు బచావో అన్న నినాదాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనియెడల భవన నిర్మాణ పనులను బంద్ చేసి వాళ్లు క్షమాపణ చెప్పేంతవరకు భవన నిర్మాణ పనులకు వెళ్ళమని భవన నిర్మాణ కార్మికులు తేల్చి చెప్పేశారు. శుక్రవారం మేస్త్రి సంఘాల రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కమల ఐలయ్య ఆదేశాల మేరకు అస్బెస్ట్ అస్ కాలనీ సంఘం అధ్యక్షుడు పి బాలాజీ, ఆల్విన్ కాలనీ సంఘం అధ్యక్షుడు అంకమ్మరాజు, జగద్గిరిగుట్ట సంఘం అధ్యక్షుడు మహేందర్ రెడ్డి లతోపాటు భవన నిర్మాణ కార్మికుల సంఘాల ఆధ్వర్యంలో గుబురు గుట్ట నుండి జగద్గిరిగుట్ట బస్టాండ్ వరకి కాలినడకన ర్యాలీని నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సెంట్రింగ్ కాంట్రాక్ట్ కార్మికులు వాళ్లు రేట్లు పెంచడం గురించి ఆలోచించకుండా తాపీ మేస్త్రీలను తోటి కార్మికులు అని ఆలోచించకుండా అవహేళనగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. తాపీ మేస్త్రీలు మా ఆత్మగౌరవం దెబ్బతిన్నదని అందుకే మేము పనులు బందు పెడుతున్నామని తెలిపారు.




సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ మమ్మల్ని ఎక్కడైతే అవహేళనగా మాట్లాడారో అక్కడే క్షమాపణ చెప్పకపోతే ఎన్ని రోజులైనా సరే పనుల్లోకి వెళ్లకుండా ఉంటామని వారిని హెచ్చరించారు. కార్మికులారా ఏకం కావాలి అనే ఒక నినాదం మర్చిపోయి కార్మికులను కొందరు శక్తులు విడదీయాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అస్బెస్ట్ అస్ కాలనీ భవన నిర్మాణ కార్మిక సంఘం అడ్వైజర్ బుల్లెట్ రాజు, కార్యదర్శి శ్రీనివాస్, నరసింహ, మునీశ్వర్, రాంబాబు, శివకుమార్, ఇజ్రాయిల్, ఎండి యూసుఫ్, మాధవరావు, గుంటూరు శ్రీనివాస్, శేఖర్, టి కృష్ణ తదితరులు పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ట్రాఫిక్ సీఐ గా బాధ్యతలు స్వీకరించిన నందగిరి వెంకటేశం

**చౌటుప్పల్, జూన్ 12, హైదరాబాద్ మిర్రర్:**



యాదాద్రి జిల్లా, చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐగా నందగిరి వెంకటేశం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ, ప్రజలకు అందుబాటులో ఉండే స్వభావంతో మంచి గుర్తింపు పొందిన ఆయన,ట్రాఫిక్ నియంత్రణ తో పాటు రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. పట్టణంలో పెరుగుతున్న వాహన రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ట్రాఫిక్ సీఐ నందగిరి వెంకటేశం చౌటుప్పల్ మండలం, రెడ్డి బావి గ్రామానికి చెందిన వ్యక్తి కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

### సీఈఐఆర్ సేవలతో బాధితులకు ఊరట..

## మూడు మొబైళ్ల అప్పగింత

### బాధితులకు అప్పగించిన రామకృష్ణపూర్ పోలీసులు

**రామకృష్ణపూర్,జూన్ 12:హైదరాబాద్ మిర్రర్**

రామకృష్ణపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మూడు మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ (జజు×=) పోర్టల్ సహాయంతో ట్రేస్ చేసి,వాటిని సంబంధిత యజమానులకు శుక్రవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో అప్పగించారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గుర్తించిన మొబైల్ ఫోన్లను తిరిగి అందజేయడంతో బాధితులు పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను బ్లాక్ చేయించుకోవాలని సూచించారు.ప్రజలు తమ మొబైల్ ఫోన్ల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ జె. శ్రీధర్ (ఎస్‌హెచ్‌వో), అఖిల్ రెడ్డి,రమ్యశ్రీతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.










## అత్యాధునిక వైద్య సేవలకు ఏరియా ఆసుపత్రి చిరునామా

**రామకృష్ణాపూర్,జూన్ 12 హైదరాబాద్ మిర్రర్**

సింగరేణి రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన మోకాలి మార్పిడి శస్త్రచికిత్స మరోసారి అక్కడి వైద్యుల నైపుణ్యాన్ని చాటిచెప్పింది.నీ రీప్లేస్‌మెంట్ సర్జరీ చేయించుకున్న తార చికిత్స అనంతరం పూర్తిగా కోలుకుని శుక్రవారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు.డాక్టర్ విక్రమ్,డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తికాగా, అనంతర వైద్య సంరక్షణతో రోగి ఆరోగ్యం వేగంగా మెరుగుపడింది.ప్రస్తుతం ఆమె స్వయంగా నడిచే స్థితికి చేరుకోవడం వైద్య బృందం సేవలకు నిదర్శనంగా నిలిచింది.ఆర్థోపెడిక్,అనస్థీషియా,నర్సింగ్, ఫిజియోథెరపీ విభాగాల వైద్య సిబ్బంది సమన్వయంతో చికిత్స అందించబడిందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో అంకితభావంతో పనిచేస్తున్న సిబ్బందిని ఆసుపత్రి యాజమాన్యం అభినందించింది.సీఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ ,ఏరియా జనరల్ మేనేజర్ ఎం.రాధాకృష్ణ అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈసందర్భంగా డివైసీఎంఓ (అడ్మిన్) మధు కుమార్ మాట్లాడుతూ, కార్పొరేట్ ఆసుపత్రుల్లో లభించే ఆధునిక వైద్య సేవలను సింగరేణి ఆసుపత్రిలోనే అందిస్తున్నామని, కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.



## ఎసిబికి చిక్కిన ఎంపిడివో,ఎంపివో

### లంచం తీసపుకుంటుండగా పట్టివేత

### పటాకులు కాల్చి సంబరం చేసుకున్న గ్రామస్థులు

**మహబూబాబాద్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

భూమి లేఅవుట్ అభివృద్ధి పనులకు లంచం తీసుకున్న ముగ్గురిని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మహబూబాబాద్ జిల్లా నర్సిములపేట మండలానికి చెందిన ఎంపీడీవో రాధిక, ఆమె కుమారుడు నాగార్జున, ఎంపీవో యాకయ్యపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. మండలంలోని పద్మావతిగూడెం గ్రామంలో లేఅవుట్‌కు సంబంధించిన భూమిని గ్రామ పంచాయతీ వద్ద తాకట్టు పెట్టేలా పంచాయతీ సచివాలయానికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ బాధితుడు ఎంపీడీవో రాధికను, ఎంపీవో యాకయ్యను సంప్రదించాడు. దీంతో వారు లంచం డిమాండ్ చేయడంతో శుక్రవారం ఎంపీడీవో కుమారుడు నాగార్జునకు మొత్తం 45 వేల రూపాయలు అందజేశాడు.

## మైత్రి డ్రగ్స్ కార్మికుడి మృతికి రూ.80 లక్షల నష్టపరిహారం


### కుటుంబ సభ్యుడికి ఉద్యోగం -- అంత్యక్రియలకు రూ.1 లక్ష

### సీఐటీయూ చొరవతో యాజమాన్యంతో ఒప్పందం

**పటాన్‌చెరు, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి జూన్ 12:**



గుమ్మడిదలలోని మైత్రి డ్రగ్స్ పరిశ్రమలో విధులు నిర్వహిస్తూ అస్వస్థతకు గురై మృతి చెందిన కార్మికుడు ప్రవీణ్ కుమార్ కుటుంబానికి రూ.80 లక్షల నష్టపరిహారం చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించింది. అలాగే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.1 లక్ష అందజేయనున్నట్లు ప్రకటించింది. వారం రోజుల క్రితం మైత్రి డ్రగ్స్ పరిశ్రమలో రెండో షిఫ్ట్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ కుమార్ అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే అతడిని సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించగా, అనంతరం నిమ్స్‌కు తరలించి చికిత్స అందించారు. ఎనిమిది రోజుల పాటు చికిత్స పొందిన అనంతరం శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు ప్రవీణ్ కుమార్ మృతి చెందాడు. కార్మికుడి మృతితో కుటుంబ సభ్యులు సీఐటీయూ నాయకులను ఆశ్రయించగా, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు కె. రాజయ్య ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు, పరిశ్రమ ప్రతినిధులతో నిమ్స్ ఆస్పత్రిలో చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో కుటుంబానికి రూ.80 లక్షల నష్టపరిహారం పది రోజుల్లో చెల్లించడం, చట్టప్రకారం రావాల్సిన అన్ని ప్రయోజనాలు అందించడం, కుటుంబ సభ్యుడికి ఉద్యోగం కల్పించడం, అంత్యక్రియల కోసం రూ.1 లక్ష అందించడం వంటి అంశాలపై యాజమాన్యం అంగీకరించినట్లు కె. రాజయ్య తెలిపారు.చర్చల్లో పరిశ్రమ ప్రతినిధులు ఎన్. శ్రీనివాసరావు, రాంప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించిన అనంతరం స్వగ్రామం అయిన కసాల లో అంత్యక్రియలు నిర్వహించారు.



# ఇష్టపడి చదవండి..! లక్ష్యాన్ని సాధించండి..!!

నాణ్యమైన విద్యకు చిరునామా ప్రభుత్వ విద్యాసంస్థలు

పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో

విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ

**పటాన్‌చెరు, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి జూన్ 12:**

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినులకు నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం తరగతి గదుల్లో ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ డిజిటల్ ప్యానెల్స్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం అద్భుతమైన ఫలితాలు సాధిస్తూ ఉన్నత ఉద్యోగాలు సాధిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ విద్య వ్యవస్థ బలోపేతానికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వంగరి అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



# బాలిక కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన మంత్రి దనసరి సీతక్క, నెలికంటి సత్యం, కునమనేని సాంబశివరావు

ఖమ్మం ఘటనను తీవ్రంగా ఖండిస్తున్న

టిఆర్ఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక

**ఖమ్మం,జూన్ 12(హైదరాబాద్ మిర్రర్):**

రజక మైనర్ బాలిక కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తూ ప్రభుత్వం అండగా ఉంటుందని పంచాయతీ రాజ్ , శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు . అదేవిధంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు అర్థిక సహాయం చేస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నిమ్స్ సూపరింటెండెంట్ తో వైద్య వివరాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం. ప్రభుత్వం బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కోరారు. ఖమ్మం జిల్లా తల్లంపాడు గ్రామానికి చెందిన మైనర్ బాలిక తీవ్ర అన్యాయానికి గురై హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శుక్రవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బేగంపేట నర్సిములు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్ బాధితురాలిని.. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే బాలిక ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అన్నివిధాలుగా అండదండలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మాట్లాడుతూ మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటనను సభ్య సమాజం తీవ్రంగా ఖండించాలన్నారు. ఇటువంటి సంఘటనలు సమాజాన్ని తలదించుకునేలా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు రాష్ట్ర వ్యాప్తంగా తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే భారీ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఘటనకు బాధ్యుడైన నిందితుడిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని కోరారు. ఈకేసు విచారణను వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని కోరారు. బాధిత బాలికకు, ఆమె కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పించి పూర్తి న్యాయం చేయాలని కోరారు.



మొదటిపేజీ తరువాయి

# విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

సోలార్ పవర్ ప్లాంట్ శంకుస్థాపనలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుమలాయపాలెం 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో రూ.3 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 0.8 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ కు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రానికి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. గతంలో విద్యుత్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. గత రెండున్నరేళ్లలో పాలేరు నియోజక వర్గంలో విద్యుత్ శాఖకు సంబంధించి అభివృద్ధి పనుల కోసం రూ.37.38 కోట్ల వ్యయం చేసినట్లు వెల్లడించారు. ఇళ్లపై నుంచి వెళ్లే హైటెన్షన్ విద్యుత్ లైన్ల కారణంగా దశాబ్దాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తోందన్నారు. రూ.9 కోట్ల వ్యయంతో మూడు సబ్‌స్టేషన్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. అర్హులైన వారికి రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసాచారీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్డారం దళితుల భూముల్లో ఎస్టీపీ ప్రాజెక్ట్

- గ్రామస్తుల తీవ్ర వ్యతిరేకత, జేసీబీలను అడ్డుకున్న లక్డారం గ్రామస్తులు
- సమాచారం లేకుండానే పనులు ప్రారంభించారని ఆరోపణ
- తమ భూములు తమకే కావాలంటూ దళితుల ఆందోళన
- దళితుల భూముల్లో ఎస్టీపీకి వ్యతిరేకంగా ఆందోళన
- 60 ఏళ్లుగా సాగులో ఉన్న భూములపై ప్రాజెక్ట్ పెట్టడం సరికాదు
- అక్రమ తవ్వకాలతోనే ఇబ్బందులు.. ఇప్పుడు ఎస్టీపీపై నిరసన
- ప్రాజెక్ట్ విరమించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరిక














**పటాన్‌చెరు, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి జూన్ 12:**

సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని లక్డారం గ్రామంలో ప్రతిపాదిత సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్రాజెక్ట్‌పై తీవ్ర వివాదం నెలకొంది. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అకస్మాత్తుగా దళితుల భూముల్లో ప్రాజెక్ట్ పనులు ప్రారంభించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం ప్రాజెక్ట్ పనుల కోసం వచ్చిన జేసీబీలను గ్రామస్తులు అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. లక్డారం గ్రామానికి చెందిన దళిత కుటుంబాలు 60 ఏళ్లకు పైగా ఆయా భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని పేర్కొంటున్నాయి. ఇప్పుడు ఎస్టీపీ ప్లాంట్ పేరుతో తమ భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఆమీన్పూర్ ప్రాంతంలో గత రెండు నెలల క్రితం ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడానికి ప్రయత్నాలు చేయగా అక్కడి ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో అమాయక గ్రామీణ ప్రాంతాల్లో నివసించే లక్డారం దళితుల భూముల పై ప్రభుత్వ పెద్దల కన్ను పడినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆమీన్పూర్ ప్రజలు వ్యతిరేకించిన ఎస్టీపి ప్రాజెక్టు ను తమ గ్రామ భూములపై నిర్మించాలనుకోవడం అన్యాయమని లక్డారం గ్రామస్తులు మండిపడుతున్నారు.గ్రామ ప్రజల అభిప్రాయం తీసుకోకుండా, గ్రామసభ నిర్వహించకుండా పనులు చేపట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు ఆరోపించారు. ఏ ప్రభుత్వ ప్రాజెక్ట్ వచ్చినా ముందుగా దళితుల భూములనే లక్ష్యంగా చేసుకోవడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూములను కాపాడుకోవడానికి చివరి వరకు పోరాడుతామని హెచ్చరించారు.

**ఇప్పటికే అనేక సమస్యలతో సతమతం:**

లక్డారం గ్రామ ప్రజలు ఇప్పటికే పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న కంకర క్రషర్లు, కృత్రిమ ఇసుక, మట్టి అక్రమ రవాణాతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. లక్డారం నుంచి బ్యాతోలు, ఇస్మాయిల్‌ఖాన్‌పేట, ఆరుట్ల, చిద్రుప్ప, గుండ్ల మాచునూర్ ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ వ్యాపారాల, రవాణా కారణంగా రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆరోపించారు.వేల సంఖ్యలో టిప్పర్లు రాకపోకలు సాగించడం వల్ల దుమ్ము, ధూళి, కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అక్రమ ఇసుక వ్యాపారాలపై పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని తదితర ప్రాంతాలలోని గ్రామస్తులు ఆరోపించారు.

**ఎస్టీపీ ప్లాంట్‌ను విరమించుకోవాలి:**

ఇప్పటికే పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తమ లక్డారం గ్రామంపై మరో భారం మోపేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని గ్రామస్తులు విమర్శించారు. మురుగునీటిని శుద్ధి చేసే ఎస్టీపీ ప్లాంట్‌ను గ్రామ సమీపంలో ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో పర్యావరణ, ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించి ఎస్టీపీ ప్రాజెక్ట్‌ను వెంటనే విరమించుకోవాలని, లేదంటే తమ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. అవసరమైతే పెద్ద ఎత్తున నిరసనలు, ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.

# ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలు మానుకోండి, లేకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు

- బిజెపి బూత్ అధ్యక్షులు సుర్వి సురేష్ గౌడ్

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 12(హైదరాబాద్ మిర్రర్):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ నెల 10వ తేదీన అల్లందేవిచెరువు గ్రామంలో గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, వైద్య, విద్య, విద్యుత్, ఉపాధి హామీ, పంచాయతీరాజ్, పోలీస్ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఒకే రోజున పలు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాల్సి రావడంతో అధికారులు ఉదయం నుంచి రాత్రి వరకు పర్యటించి తమ విధులను నిర్వర్తించారు. ఈ క్రమంలో అల్లందేవిచెరువు గ్రామానికి రాత్రి 7:30 గంటల సమయంలో చేరుకోవడం పూర్తిగా అధికారిక కార్యక్రమాల షెడ్యూల్‌లో భాగమే.రాష్ట్రవ్యాప్తంగా ఇదే విధంగా గ్రామసభలు నిర్వహించబడినప్పటికీ, అల్లందేవిచెరువు గ్రామంలో మాత్రమే కొందరు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం అనవసర వివాదాలు సృష్టించడం, పేపరు ప్రకటనలు ఇవ్వడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనం.తమ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు జరిగిన కార్యక్రమాన్నే తప్పుబడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం హాస్యాస్పదం,గ్రామాభివృద్ధిలో భాగంగా సర్పంచ్ గెలిచిన ఆరు నెలల కాలంలో గ్రామ ప్రజల సహాయ సహకారాలతో దేవాలయ అభివృద్ధి,వైద్యశాలకు వైద్యుడి నియామకం,అలాగే నేడు ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ సహకారంతో శరవేగంగా ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులు కొనసాగుతుండటం చూసి ఓర్వలేక కొందరు ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు అసత్య ప్రచారాలకు దిగుతున్నారు.ప్రజలకు వాస్తవాలు తెలుసు. గ్రామాభివృద్ధికి అడ్డంకులు సృష్టించే రాజకీయాలను ప్రజలు ఎప్పటికీ సమర్థించరు. ప్రజల మధ్య అపోహలు సృష్టిస్తూ చౌకబారు రాజకీయాలు కొనసాగిస్తే, రానున్న రోజుల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలే తగిన సమాధానం చెబుతారు.అల్లందేవిచెరువు గ్రామ అభివృద్ధి,ప్రజా సంక్షేమమే గ్రామ సర్పంచ్ లక్ష్యం, భారతీయ జనతా పార్టీ లక్ష్యం. రాజకీయ విమర్శలతో కాదు, అభివృద్ధి పనులతోనే మేము ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటామని స్పష్టం చేస్తున్నాము. మేము చేస్తున్న అభివృద్ధిని చూడలేక నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు కొనసాగిస్తే, ప్రజల తీర్పు ముందు వాటి అసలు స్వరూపం బయటపడటం ఖాయం.

మొదటిపేజీ తరువాయి

# ప్రఖ్యాత కోచ్ జస్పాల్ రాణా కన్నుమూత

క్రీడారంగానికి తీరని లోటని

ప్రధాని సంతాపం

**న్యూఢిల్లీ,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

దిగ్గజ షూటర్, ప్రఖ్యాత కోచ్ జస్పాల్ రాణా (49) కన్నుమూశారు. కొన్ని రోజుల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురైన ఆయన.. శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. భారత్ స్టార్ షూటర్ మను బాకర్ ఈయన కోచింగ్‌లోనే రాటుదేలిన సంగతి విదితమే. ఐఎస్-ఎస్ఎఫ్ వరల్డ్ కప్‌లో భాగంగా ఇటీవల జర్మనీ నుంచి భారత్‌కు తిరిగివస్తుండగా రాణా అనారోగ్యానికి గురయ్యారు. విమానం దిగిన వెంటనే ఆయన్ను దిల్లీలోని ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడే చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ధృవీకరించింది. 'జర్మనీలో వరల్డ్‌కప్ సందర్భంగా జస్పాల్‌కు ఛాతినొప్పి, అసౌకర్యం కలిగాయి. ఎసిడిటీగా పొరబడి.. తన పనిలో నిమగ్నమయ్యాడు. అయితే భారత్‌కు వచ్చేటప్పుడు మళ్లీ అసౌకర్యానికి గురయ్యాడు. దాంతో ఆసుపత్రిలో చేరాడు అంటూ జస్పాల్ సోదరుడు సుభాష్ వెల్లడించారు. పారిస్ ఒలింపిక్స్‌లో రెండు కాంస్యాలు గెలిచిన మను బాకర్‌కు రాణా వ్యక్తిగత కోచ్‌గా వ్యవహరించారు. 2006 ఆసియా క్రీడల్లో మూడు స్వర్ణాలు గెలిచిన జస్పాల్.. గతంలో జాతీయ జూనియర్ కోచ్‌గా వ్యవహరించారు. అప్పుడే మను బాకర్, సౌరభ్ చౌదరి లాంటి ప్రతిభావంతులైన షూటర్లు వెలుగులోకి వచ్చారు. ఒలింపిక్స్ విజయాల అనంతరం ఆయన గత ఏడాది ఫిబ్రవరిలో జాతీయ కోచ్‌గా నియమితులయ్యారు. 25 మీటర్ల పిస్టల్ విభాగంలో హై పర్ఫార్మెన్స్ కోచ్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. జస్పాల్ రాణా మృతిపై ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఆయన మరణం భారత క్రీడా ప్రపంచానికి తీరనిలోటన్నారు. షూటింగ్‌లో ఆయన సాధించిన విజయాలతో దేశానికి ఎంతో పేరు తీసుకువచ్చారు. యువ అథ్లెట్లను తీర్చిదిద్దడంలో ఆయన చూపిన నిబద్ధత ఎనలేనిది. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబం, ఆత్మీయులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని మోదీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

## ఐఈఈఈ అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న

# అంతరిక్ష శాఖ డైరెక్టర్ రాజీవ్ జ్యోతి

- 18 దేశాల ప్రతినిధులు, ఇస్రో--సీఎస్ఐఆర్ శాస్త్రవేత్తల సందడి
- పరిశ్రమ--అకాడెమియా సమన్వయంపై రాజీవ్ జ్యోతి పిలుపు
- వామ్స్-2026లో ఇస్రో, సీఎస్ఐఆర్ శాస్త్రవేత్తల సందడి
- 18 దేశాల ప్రతినిధులతో అంతర్జాతీయ స్థాయిలో బీవీఆర్ఐటీ సదస్సు
- మహిళా శాస్త్రవేత్తల విజయగాథలతో ఉమెన్ ఇన్ ఇంజనీరింగ్ సదస్సు



**నర్సాపూర్, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి జూన్ 12:**

నర్సాపూర్లోని బీవీ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో నిర్వహిస్తున్న 5వ ఐఈఈఈ వైర్లెస్, యాంటెన్నా అండ్ మైక్రోవేవ్ సింపోజియం, వామ్స్–2026 మూడవ రోజు కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. దేశ విదేశాల నుంచి వచ్చిన పరిశోధకులు, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, పరిశ్రమ నిపుణులు, విద్యార్థుల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో సదస్సు విజయవంతంగా కొనసాగింది. మూడవ రోజు ప్రధాన ఆకర్షణగా భారత ప్రభుత్వ అంతరిక్ష మంత్రిత్వ శాఖ సాంకేతిక విభాగం డైరెక్టర్ శ్రీ రాజీవ్ జ్యోతి పరిశ్రమ--విద్యా సంస్థల సహకారంపై నిర్వహించిన ప్రత్యేక ప్యానెల్ చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భారత అంతరిక్ష రంగంలో వేగంగా జరుగుతున్న అభివృద్ధి, అందులో ఉన్న అవకాశాలు, యువతకు లభిస్తున్న ఉపాధి, పరిశోధనా అవకాశాలపై విలువైన సమాచారం అందించారు.బీవీఆర్ఐటీ ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే మాట్లాడుతూ, భారత అంతరిక్ష కార్యక్రమాలకు విశేష సేవలు అందిస్తున్న ప్రముఖ నిపుణుడు రాజీవ్ జ్యోతి నుంచి విద్యార్థులు, అధ్యాపకులు ప్రత్యక్షంగా నేర్చుకునే అరుదైన అవకాశం లభించిందన్నారు. ఇక "ఐఈఈఈ ఉమెన్ ఇన్ ఇంజనీరింగ్" ప్రత్యేక సదస్సు విశేష ఆకర్షణగా నిలిచింది. సీఎస్ఐఆర్--నేషనల్ ఏరోస్పేస్ లాబొరేటరీస్కు చెందిన సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. బాలమతి చౌదరి, ఇస్రో యూ.ఆర్. రావు శాటిలైట్ సెంటర్కు చెందిన సీనియర్ సైంటిస్ట్ డా. హిమాని సైనీ, సౌదీ అరేబియాలోని కింగ్ అబ్దుల్లా యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన డా. అపాలా బెనర్జీ పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు.అదేవిధంగా "ఇండియా సెమీకండక్టర్ మిషన్: పవర?ంగ్ ది ఫ్యూచర్" అంశంపై ప్రత్యేక వర్క్షాప్, ఐఈఈఈ యంగ్ ప్రొఫెషనల్స్ సెషన్, స్టార్టప్ సెషన్, ఇండస్ట్రీ సెషన్, మెంటరింగ్ కార్యక్రమాలు, ప్రొఫెషనల్ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. వామ్స్–2026 జనరల్ చైర్ డా. బి.ఆర్. సంజీవ రెడ్డి మాట్లాడుతూ, వైర్లెస్ కమ్యూనికేషన్స్, యాంటెన్నాలు, మైక్రోవేవ్స్, అంతరిక్ష సాంకేతిక రంగాల్లో ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో పాటు అకాడెమియా, పరిశ్రమలు, పరిశోధనా సంస్థలు, యువ ఆవిష్కర్తలను ఒకే వేదికపైకి తీసుకువస్తున్న ప్రపంచ స్థాయి సదస్సుగా వామ్స్ కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీ రాజీవ్ జ్యోతి, డా. సుధాకర్ కె. రావు, డా. సి.జె. రెడ్డి వర్చువల్, ప్రొఫెసర్ ఫ్రాన్సెస్కో పి. ఆండ్రియుల్లీ, ప్రొఫెసర్ క్రిస్టోఫ్ ఫ్యూమోక్స్, డా. ధవల్ పుజారా, శ్రీ ఫిల్ వెనిజియా తదితర ప్రముఖులు హాజరయ్యారు. 18 దేశాలకు చెందిన ప్రతినిధులు, ఐఐటీలు, ఎన్ఐటీలు, ప్రముఖ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె.వి.వి. విష్ణు రాజు, వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, సెక్రటరీ ఆదిత్య విస్సం అందిస్తున్న సహకారం, ప్రోత్సాహంతో సదస్సు విజయవంతంగా కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు.

# సంక్షేమ శాఖలో అవినీతి అంతా అబద్ధం

## నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనన్న మంత్రులు

## హరీష్ రావు లాగా అవినీతి తమకు తెలియదని ఖండన

**సిద్ధిపేట,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

సంక్షేమ శాఖలో అవినీతి జరిగినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. తమ శాఖల్లో తప్పు జరిగిందనేందుకు ఎలాంటి విచారణకు అయినా తాము దేనికైనా సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా తాను, మైనార్టీ శాఖ మంత్రిగా అజారుద్దీన్, ఎస్సీ, ఎస్టీ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ ఉన్నామని పేర్కొన్నారు. మైనార్టీ, బీసీ, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖల్లో పారదర్శకంగా మంత్రులుగా సంబంధం లేకుండా ప్రిన్సిపాల్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్కు తాము నిర్ణయాధికారం ఇచ్చామని గుర్తు చేశారు. అయితే అవినీతి జరిగిందంటూ హరీశ్ రావు అవగాహన లేకుండా మాట్లాడి ఆయన.. తన స్థాయిని తగ్గించుకుంటున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో చేసిన విధంగా అవినీతి జరుగుతుందనే భావనలో ఆయన ఉన్నట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. మంత్రులు అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ పక్షాన చెబుతున్నానని.. సంక్షేమ శాఖల్లో అవినీతి జరిగిందని రుజువు చేస్తే దేనికైనా సిద్ధమన్నారు. పేదలకు విద్య, నాణ్యమైన ఆహారం అందాలనే ఆలోచన తమకు ఉందని తెలిపారు. అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఖండించారు. ఈ అవినీతిపై చర్చించేందుకు మీరే డేట్ టైమ్ ఫిక్స్ చేయండి.. చర్చిద్దామంటూ హరీశ్ రావుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్ విసిరారు. గురుకుల విద్యార్థుల షూస్, యూనిఫాం, బుక్స్ టెండర్లో రూ. 2 వేల కోట్ల అవినీతి జరిగిందన్న హరీష్ రావు ఆరోపణలను తాను ఖండిస్తున్నట్లు చెప్పారు. తాము జాతీయ స్థాయిలో టెండర్లు పిలిచామని గుర్తు చేశారు. మొత్తం టెండర్ విలువే రూ.687 కోట్లు అని వివరించారు. రూ.2 వేల కోట్ల అవినీతి జరిగిందని హరీశ్ రావు పచ్చి అబద్దాలు చెప్పారని మండిపడ్డారు. వారు అవినీతి చేసినట్లే తాము చేశామని అనుకుంటున్నారా? అంటూ బీఆర్ఎస్ నేతను మంత్రి సూటిగా ప్రశ్నించారు. ఏడు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ కోసం తాము మంచి ఆలోచన చేస్తే హరీశ్ రావుకు అక్కసు ఎందుకు? అని ప్రశ్నించారు. మీరు గురుకులాలకు ఒక్క కొత్త భవనం అయినా నిర్మించారా?.. ఎస్సీ విద్యార్థుల కోసం ఒక్క హాస్టల్ భవనం అయినా కట్టించారా? అని హరీశ్ రావుకు ఈ సందర్భంగా ప్రశ్నలు సంధించారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ హరీశ్ రావుకు స్పష్టం చేశారు. ప్రభుత్వ సంస్థలకు కూడా కొంత శాతం ప్రొక్యూర్మెంట్కు అవకాశం ఇచ్చామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు.


## రేవంత్ రెడ్డి నియంత పాలనకు

# రోజులు దగ్గర పడ్డాయి

- ఇతర రాష్ట్రాల్లోలాగే తెలంగాణలోనూ కాంగ్రెస్ ఖతం
- కాంగ్రెస్ పార్టీకి ఈసారి డిపాజిట్లు కూడా దక్కవు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జోస్యం

**కరీంనగర్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్ రావు హెచ్చరించారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. తమిళనాడు, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయని గుర్తు చేశారు. తెలంగాణలో కూడా అదే జరగబోతోందని అన్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి పాలనపై మరోసారి నిప్పులు చెరిగారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్లో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్రావు మాట్లాడారు. . సీఎం రేవంత్ రెడ్డి.. జూబ్లీహిల్స్ ప్యాలెస్ చాలదని వంద కోట్ల రూపాయిలతో ఇంకో ప్యాలస్ నిర్మించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటి సమీపంలో దిగడానికి హెలికాప్టర్ చాలదని ఐదు కోట్ల రూపాయిలతో ఎయిర్ బస్ తెచ్చుకుంటున్నారని మండిపడ్డారు. ఫుట్ బాల్ సోకుల కోసం మెస్సీకి రూ.100 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. అందాల పోటీల కోసం మరో రూ.100 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే ఇక్కడి నుంచి అక్కడికి మూటలు పంపటానికి నగదు ఉంటుందని, కానీ విద్యార్థులు, రైతులకు ఇవ్వటానికి మాత్రం డబ్బులు ఉండవా అంటూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు చురకలంటించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఆపి రైతుబంధు నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కరోనా సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని.. ఇప్పుడు సీఎం రేవంత్కు ఏమైందని ప్రశ్నించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మొదటి ఏడాది రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారు. రెండోసారి మూడు ఎకరాలకు, మూడోసారి రెండెకరాలకే ఇచ్చారు. మొత్తం రూ.20వేల కోట్లు ఎగ్గొట్టి రుణమాఫీ చేశామని చెబుతున్నారు. కేసీఆర్ క్రమం తప్పకుండా రైతుబంధు ఇచ్చారు. 45 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు గతంలో సిద్దిపేటలో సీఎం రేవంత్ ప్రకటించారు. 65 రోజులు పూర్తయినా ఇంకా పడలేదు. దేశవ్యాప్తంగా ప్రశంసలందుకున్న రైతు బీమా పథకం కూడా బంద్ అయింది. ఎల్ఐసీకి ప్రభుత్వం ప్రీమియం చెల్లించక పోవడంతో



ఆ పథకం నిలిచిపోయింది. రైతు చనిపోతే ఆ కుటుంబానికి అందాల్సిన బీమా కూడా రావడం లేదు. ఎరువులకూ ఇబ్బందులు తప్పడం లేదు. వడ్లు, మక్కలు విక్రయానికి రైతులు పడిగాపులు కాశారు. సంచులు చెదలు పట్టినా వడ్లు కొనే పరిస్థితి లేకుండా పోయింది. 24 గంటల ఉచిత కరెంటూ పోయింది. కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారు. రైతులు ఆ పార్టీకి ఓటేసే పరిస్థితి లేదన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, మహిళలకు రూ.2,500, రూ.4వేల చొప్పున పింఛను ఇవ్వడం లేదు. ప్రభుత్వ సొమ్ము రూ.100 కోట్లతో సీఎం క్యాంప్ ఆఫీస్ నిర్మించుకున్నారు. అందాల పోటీలు, ఫుట్బాల్ సోకులకు నిధులు ఉంటాయి కానీ.. ఫీజు రీయింబర్స్మెంట్, రైతుబంధు, రైతుబీమాకు ఉండవా? రైతులకు డబ్బు ఇచ్చేందుకు రేవంత్కు మనసు రావడం లేదు. ఆయనకు అధికారం మత్తెక్కింది. హిట్లర్ పాలనను అంతం చేయడానికి ప్రజలు కంకణం కట్టుకున్నారు. కాంగ్రెస్కు డిపాజిట్లు కూడా రావు. మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని హరీశ్రావు అన్నారు.

## మామిడిపల్లు

# అక్కా చెల్లెళ్ల మృతి ఘటన

## సమగ్ర దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

మామిడి పండ్లు తిని అక్కాచెల్లెళ్ల మృతి ఘటనపై నారాయణగూడ పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. మామిడి పండ్లు తిని భువనేశ్వరి(17), సంధ్య(10) తీవ్ర అస్వస్థకు గురై.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆదేశాలు జారీ చేశారు. కర్ణాటక బీదర్ వాసులు వైజినాథ్, ఇందుమతి దంపతులు కొన్నాళ్ల క్రితం జీవనోపాధి కోసం హైదరాబాద్కు వచ్చారు. ఇందుమతి బంధువు రేణుక ఈనెల జలమండలి వద్ద రెండు కేజీల మామిడి పండ్లను కొనుగోలు చేసింది. ఆ పండ్లను ఇందుమతి, ఆమె నలుగురు కుమార్తెలు తిన్నారు. ఆపై వారంతా వాంతులు, విరోచనాలతో తీవ్ర అస్వస్థకు గురయ్యారు. చికిత్స పొందుతూ అక్కాచెల్లెళ్లు భువనేశ్వరి(17), సంధ్య(10) మృతి చెందగా.. మిగిలిన వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతికి మామిడి పండ్లు తొందరగా మగ్గేందుకు వినియోగించే రసాయనాలు కారణమా?... లేక ఇతర పదార్థాల వల్ల జరిగిందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు తెలుసుకుంటున్నారు. ఫుడ్, ఫ్రూట్ నమూనాలను సేకరించిన అధికారులు.. పరీక్షల కోసం ల్యాబ్కు పంపించారు. గత నెలలో ఛత్తీస్గఢ్ జాంజ్ గిరి–చంపా జిల్లాలో పుచ్చకాయ తిని 15 ఏళ్ల బాలుడు మరణించగా, మరో ముగ్గురు పిల్లలు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. దీంతో వరుస ఘటనలతో మామిడి పండ్లు, పుచ్చకాయలు కొనాలంటే ప్రజలు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో సమగ్ర దర్యాప్తు చేపట్టామని కమిషనర్ సజ్జన్నార్ తెలిపారు.

# స్కూలు డ్రెస్సుల కుంభకోణం

## వివరాలు వెల్లడించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

**హైదరాబాద్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

స్కూల్ డ్రెస్సులను కూడా మహిళా సంఘాలకు అప్పగిస్తామని గతంలో సిఎం ప్రకటించినట్లు సమాచారం. వారికి ఈ పని అప్పగిస్తే మరింత మంచి ఫలితం వస్తుందని చాలామంది అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ కాంట్రాక్టును గుజరాత్ కంపెనీకి అప్పగించారని విపక్ష నేత హరీష్ రావు చేసిన ఆరోపణలపై నిజాలు వెలుగు చూడాల్సి ఉంది. గుజరాత్ కాంట్రాక్టర్ల పేరుతో విద్యాశాఖలో రూ.2000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. కాంట్రాక్టులు, కమిషన్ల కోసమే పాఠశాలల పునఃప్రారంభం వాయిదా వేశారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫామ్స్ కుట్టే బాధ్యత చేనేత కార్మికులకు, షూ, బెల్టుల తయారీ దళిత కుటుంబాలు బతకాలని లిడ్ క్యాప్కు ఇచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం వాటిని సెంట్రలైజ్ చేసి.. గుజరాత్ కాంట్రాక్టర్కు అప్పగించారని మండిపడ్డారు. ఆ గుజరాత్ కాంట్రాక్టర్ నుంచి ఇంతవరకు బట్టలు రాలేదని, 7 లక్షల మంది గురుకుల విద్యార్థులకు ఇవ్వాల్సిన బ్యాగులు, డ్రెస్సులు, బెల్టులు, పుస్తకాలు ఏవీ అందలేదన్నారు.

# అర్హులైన పౌరులందరు ఓటరుగా నమోదు

## సజావుగా ఓటర్

## సమగ్ర సవరణ ప్రక్రియ

### జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ సూచన

**నిజామాబాద్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ సూచించారు.అర్హులైన పౌరులందరు ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని ఆర్డీవోతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారదర్శకమైన, కచ్చితమైన ఓటరు జాబితా తయారీ లక్ష్యంగా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పక్రియను చేపడుతున్నామని తెలిపారు. ఈ పక్రియకు సంబంధించిన సమాచారం అందించడంతో పాటు ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం 1950 టోల్ ఫ్రీ నంబర్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పు, తొలగింపు, సవరణలు, ఇతర అంశాలకు సంబంధించి ప్రజలు 1950 టోల్ ఫ్రీ నంబర్ను సంప్రదించి సేవలు పొందవచ్చని తెలిపారు.

# విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత

## ప్రభుత్వ నర్సింగ్ స్కూల్ను సందర్శించిన కలెక్టర్

**నిజామాబాద్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. నిజామాబాద్ జిల్లాలోని మాక్లూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ నర్సింగ్ స్కూల్ను శుక్రవారం సందర్శించారు. స్కూల్ ఆవరణను పరిశీలించి ప్రహరీ లేకపోవడాన్ని గమనించి వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, నర్సింగ్ స్కూల్ వద్ద, పరిసర ప్రాంతాల్లో పోలీసులు పెట్రోలింగ్ చేసేలా చూడాలని అన్నారు. తుది దశలో కొనసాగుతున్న నిర్మాణ పనుల నాణ్యతను తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. యుద్ధప్రాతిపదికన పనులను పూర్తి చేయించాలని, విద్యార్థినులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. విద్యార్థినులకు పలు ప్రశ్నలు వేస్తూ వారి అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేశారు. తన వెంట తెచ్చిన డైరీలు, చా÷–లకెట్లు, బహుమతులను అందించారు. నర్సింగ్ కోర్సు ఎంతో డిమాండ్ కలిగిన చక్కటి కోర్సు అని, ఏకాగ్రతతో ఇష్టంగా చదువుకోవాలని సూచించారు.

# అహ్మదాబాద్ ఎయిరిండియా ఘటనకు ఏడాది

## దుర్ఘటనపై దర్యాప్తు పురోగతిలో ఉంది

## ప్రమాదంపై ఇంకా దుష్ప్రచారాలు చేయడం తగదు

## కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ,జూన్12(హైదరాబాద్ మిర్రర్):



అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన దుర్ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ ఘటన జరిగి నేటికి ఏడాది అయింది. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి స్పందించారు. ఈ దుర్ఘటనకు సంబంధించి తప్పుడు ప్రచారాలు చేయొద్దని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. విమాన ప్రమాదంపై జాతీయ, అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగా నిష్పక్షపాతంగా దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. బాధిత కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. ప్రమాదానికి గల కారణాలను సమగ్రంగా నిర్ధరించడానికి ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో కృషి చేస్తోందన్నారు. ప్రమాదంపై త్వరలో తుది నివేదిక వస్తుందని.. దాని ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విమానయాన భద్రతను మరింత మెరుగుపరిచేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అంతర్జాతీయ సమీక్షలు, సంప్రదింపు పక్రియలు పూర్తయిన తర్వాత విమాన ప్రమాదంపై తుది నివేదిక విడుదల చేస్తామని ఈ దుర్ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏబీఐ) వెల్లడించింది. ప్రమాదానికి అసలు కారణం తెలుసుకొనేందుకు ఫ్లైట్ రికార్డర్ డేటా, ఇంజిన్ భాగాలు, ఇతర ఆధారాలను విశ్లేషిస్తున్నామని తెలిపింది. ఇప్పటివరకు దర్యాప్తులో గణనీయమైన పురోగతి సాధించామని.. అందులో కనుగొన్న విషయాలను నిర్ధరించుకొనేందుకు పరీక్షలు నిర్వహిస్తున్నారని పేర్కొంది. గతేడాది అహ్మదాబాద్‌లో టేకాఫ్ అయిన వెంటనే ఎయిరిండియా విమానం కుప్పకూలిన ఘటనలో 241 మంది ప్రాణాలు కోల్పోవడం అందరినీ విషాదానికి గురిచేసిన విషయం తెలిసిందే. ఆ ప్రమాదంలో విశ్వాస్ కుమార్ అనే వ్యక్తి మాత్రమే ప్రాణాతో బయటపడ్డారు. విమానం హాస్టల్ భవనంపై కూలడంతో మృతుల సంఖ్య 260కి చేరింది. బాధిత కుటుంబాలకు టాటాగ్రూప్ నష్ట పరిహారం చెల్లించింది. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. ఇదిలావుంటే ఆ విమానం కూలిన హాస్టల్ భవనం స్థానంలో రూ.547 కోట్లతో మెడికల్ హబ్‌ను అభివృద్ధి చేయనున్నట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర మంత్రి ప్రఫుల్ పన్సేరియా వెల్లడించారు. వైద్య విద్యార్థులకు కొత్త అవకాశాలు కల్పించేందుకు దీనిని ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. 15 బాధిత కుటుంబాలు తమ ఆత్మీయుల వ్యక్తిగత వస్తువులను స్వీకరించడానికి నిరాకరించాయని ఎయిరిండియా మాతృ సంస్థ టాటా గ్రూప్ శుక్రవారం వెల్లడించింది. 91 శాతం కుటుంబాలకు కోటి రూపాయల నష్ట పరిహార చెల్లింపును పూర్తిచేశామని తెలిపింది. పత్రాలు సరిగా లేని, పరిహార స్వీకరణకు నిరాకరించిన కేసుల్లో పరిహార చెల్లింపు పక్రియ పూర్తికాలేదని చెప్పారు. 96 శాతం బాధిత కుటుంబాలకు మధ్యంతర పరిహారం కింద రూ.25 లక్షలు అందించామని పేర్కొంది.

# ఏడాదిగా జీవచ్ఛవంలా బతుకతున్నాను

## ఎయిరిండియా ప్రమాదంలో బయటపడ్డ విశ్వాస్

న్యూఢిల్లీ,జూన్12(హైదరాబాద్ మిర్రర్):

దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన ఎయిరిండియా ప్రమాద ఘటన జరిగిన నేటికి ఏడాది అయ్యింది. ఆ దుర్ఘటన నుంచి బయటపడిన ఒక్కే ఒక్కడు విశ్వాస్ కుమార్ రమేశ్ . ఏడాది గడిచిపోయినా.. ఆయన ఈ విషాదాన్ని మర్చిపోలేకపోతున్నారు. అలాగే బాధిత కుటుంబాల మనసుల్లోని ప్రశ్నలకు సమాధానాలు కావాలని అడుగుతున్నారు. నేను బతికి బయటపడినదే ప్రజలకు కనిపిస్తుంది. కానీ నాలుగు గోడల మధ్య నేను ఎదుర్కొంటున్న సవాళ్లు ఎవరికీ అర్థం కావు. ఇప్పటికీ నేను నిద్రలేమి, ఆందోళన, చేదు జ్ఞాపకాలతో పోరాడుతున్నాను. ఒక సంవత్సరం గడిచిపోయింది. బతికి ఉన్నందుకు కృతజ్ఞుడినే. కానీ అప్పటినుంచి నేను చేస్తోన్న పోరాటాన్ని మాత్రం మాటల్లో వర్ణించలేను. నా జీవితాన్ని పునర్నిర్మించుకుంటూ కుటుంబంతో కలిసి ముందుకు సాగుతున్నాను అని జాతీయమీడియాతో మాట్లాడారు. ఈ బాధ తన ఒక్కడిదే కాదని, ప్రభావిత కుటుంబాలు కూడా ఇదేరకమైన వేదనను అనుభవిస్తున్నాయని విశ్వాస్ చెప్పారు. జరిగిన దానిని ఎవరూ మార్చలేరు కానీ.. ప్రజలకు నిజాయతీ, వారు ఎదుర్కొంటున్న ప్రశ్నలకు సమాధానాలు కావాలన్నారు. గతేడాది అహ్మదాబాద్‌లో టేకాఫ్ అయిన వెంటనే ఎయిరిండియా విమానం కుప్పకూలిన ఘటనలో 241 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆ ప్రమాదంలో విశ్వాస్ కుమార్ ఒక్కడే బయటపడ్డారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్.. గుజరాత్‌లోని తన కుటుంబాన్ని కలిసేందుకు వచ్చి తిరుగు ప్రయాణంలో ఉండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ రోజు విమానంలో 11-ఏ సీటులో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ఆ సీటు విరిగిపడిపోవడంతో ఆయనకు మంటలు అంటుకోలేదు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కిన దృశ్యాలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ ప్రమాదంలో తన సోదరుడు అజయ్‌ను కోల్పోయారు. విమానం హాస్టల్ భవనంపై కూలడంతో మృతుల సంఖ్య 260కి చేరింది. కాగా.. దుర్ఘటనకు సంబంధించిన తుది రిపోర్ట్ రావడానికి ఇంకా రెండు నెలలు పట్టొచ్చని తెలుస్తోంది.

# టిఎంసి మాజీ ఎంపికి అతివాద సంస్థలతో సంబంధాలు

## అహ్మద్ హసన్‌పై దర్యాప్తునకు

## రెబల్ ఎంపి కకోలీ ఘోష్ డిమాండ్

కోల్‌కతా,జూన్12(హైదరాబాద్ మిర్రర్):

తృణమూల్ కాంగ్రెస్ రెబల్ ఎంపీ కకోలీ ఘోష్ ఆ పార్టీ మాజీ ఎంపీపై సంచలన ఆరోపణలు చేశారు. తృణమూల్ మాజీ రాజ్యసభ ఎంపీ అహ్మద్ హసన్ ఇమ్రాన్‌కు బంగ్లాదేశ్‌కు చెందిన అతివాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయన్నారు. ఈ మేరకు పశ్చిమబెంగాల్ సీఎం సువేందు అధికారికి లేఖ రాశారు. ఇమ్రాన్‌కు బంగ్లాదేశ్ సంస్థలతో సంబంధాలు ఉండొచ్చని పలు మీడియా నివేదికలు చేసిన బహిరంగ ఆరోపణలను ఘోష్ తన లేఖలో ప్రస్తావించారు. టీఎంసీ హయాంలో చికెన్ నెక్ కారిడార్ తో సహా కొన్ని సున్నితమైన ప్రాంతాలలో భారత సైన్యం, సరిహద్దు భద్రతా దళంఅభ్యర్థించిన భూమిని కేటాయించకపోవడం పైనా పలు అనుమానాలు లేవనెత్తారు. వీటిపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. రెబల్ ఎమ్మెల్యే రితబ్రత టీఎంసీలో తిరుగుబాటు లేవనెత్తిన అంశంతో తమకేమీ సంబంధం లేదని కకోలీ ఘోష్ పేర్కొన్నారు. ఆయన అసెంబ్లీలో ఉంటే తాను పార్లమెంట్‌లో ఉన్నానని అన్నారు. రెండు వర్గాలు వేర్వేరు రాజకీయ లక్ష్యాలను అనుసరిస్తున్నాయన్నారు. ఇటీవల లోక్‌సభలోని 20 మంది టీఎంసీ ఎంపీలు ఎన్డీయేకు మద్దతిస్తున్నట్లు వెల్లడించిన విషయం తెలిసిందే. వారు స్పీకర్‌కు రాసిన లేఖ నేడు జాతీయమీడియా చేతికి వచ్చింది. దీంతో రెబల్ ఎంపీలలో కకోలీ ఘోష్, శతాబ్ది రాయ్, భారత మాజీ క్రికెటర్, ఎంపీ యూసుఫ్ పఠాన్, నటి సయోనీ ఘోష్, నటుడు శత్రుఘ్న సిన్హా మొదలైన కీలక నేతలు ఉన్నట్లు వెల్లడయ్యింది.

# హనీట్రాప్‌లో మోసపోయిన మహిళా న్యాయమూర్తి

## పనివాళ్లతో ఫిర్యాదుతో బయటపడ్డ వైనం

చండీఘడ్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):

హనీట్రాప్ లో పడి.. ఓ మహిళా న్యాయమూర్తి రూ.లక్షలు పోగొట్టుకున్నారు. అయితే, దీనిపై ఆమె స్వయంగా ఫిర్యాదు చేయకుండా.. తన ఇంట్లో పనిచేసే వాళ్లతో ఫిర్యాదు చేయించడం చర్చనీయాంశమైంది. హరియాణాకు చెందిన ఓ మహిళా న్యాయమూర్తికి గతేడాది నవంబరులో టిండర్ యాప్ ద్వారా అభిమన్యు వశిష్ఠ్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. కొద్దికాలంలోనే వీరి మధ్య బంధం బలపడింది. కొంతకాలం తర్వాత పెట్టుబడి పెడితే అధిక రాబడులు వస్తాయని మహిళా న్యాయమూర్తిని నమ్మించిన అభిమన్యు ఆమెతో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టించాడు. ఈమేరకు అతడికి సంబంధించిన ఖాతాలకు ఆమె రూ.52 లక్షలకు పైగా నగదు బదిలీ చేశారు. ఎన్నాళ్లయినా లాభాలు రాకపోవడంతో.. ఇదంతా మోసమని గ్రహించారు. అయితే, దీనిపై ఆమె స్వయంగా పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. తన ఇంట్లో పనిచేసే సహాయకురాలి పేరు మీద ఎఫ్ఐఆర్ నమోదు చేయించారు. దీనిపై దర్యాప్తు చేసిన అధికారులు నిందితుడిని అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. కింది కోర్టు బెయిల్ నిరాకరించడంతో.. అభిమన్యు సెషన్స్ కోర్టును ఆశ్రయించాడు. ఈ కేసు విచారణ సందర్భంగా లావాదేవీలు సహాయకురాలి బ్యాంకు నుంచి కాకుండా.. న్యాయమూర్తి ఖాతాల నుంచి జరిగాయని అదనపు సెషన్స్ జడ్జి సౌరభ్ ప్రతాప్ సింగ్ గుర్తించారు. అలాగే దర్యాప్తులో కూడా లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. నిందితుడు, న్యాయమూర్తికి సంబంధించిన పూర్తి వాట్సప్ సంభాషణలను, కాల్ రికార్డులు సేకరించలేదని తెలిపారు. దర్యాప్తు అసంపూర్తిగా ఉన్నందున.. కీలకమైన సాక్ష్యాలు ఇంకా సేకరించాల్సి ఉందని పేర్కొంటూ నిందితుడికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించారు. టిండర్ యాప్, వాట్సప్‌లలో ఇరువురి మధ్య జరిగిన పూర్తి సంభాషణలను సేకరించాలని ఈ సందర్భంగా దర్యాప్తు అధికారులను న్యాయస్థానం ఆదేశించింది. నిధుల బదిలీకి వివరాలు.. నిందితుడి ఫోన్‌కి సంబంధించిన ఫోరెన్సిక్ విశ్లేషణను తొందరగా నిర్వహించాలని పేర్కొంది.

# తిరుగుబాటు ఎంపిల కొత్త ఎత్తుగడ

## తమదే అసలైన టిఎంసిగా వాదన

## స్పీకర్ ఓంబిర్లాను కలిసి వివరించేందకు సన్నద్ధం

న్యూఢిల్లీ,జూన్12(హైదరాబాద్ మిర్రర్):

తృణమూల్ కాంగ్రెస్ లో తలెత్తిన సంక్షోభం పతాక స్థాయికి చేరుతున్నాయి. తమదే అసలైన టిఎంసి అని తిరుగుబాటు దారులు ప్రకటించే సంకేతాలు కనిపిస్తున్నాయి. పార్టీ అధినాయకత్వంపై అసంతృప్తితో రగులుతున్న తిరుగుబాటు ఎంపీలు తమదే 'నిజమైన టీఎంసీ' పార్లమెంటరీ గ్రూప్ అని క్లెయిమ్ చేసుకునేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలుసుకోనున్నారు. ఈ విషయాన్ని రెబల్ ఎంపీ జగదీష్ చంద్ర బర్మా బసునియా ధృవీకరించారు. ఇప్పటికే తమ గ్రూపు స్పీకర్‌కు ఒక రిప్రజెంటేషన్ సమర్పించిందని, తమను 'రియల్ టీఎంసీ' పార్లమెంటు గ్రూపుగా గుర్తించాలని కోరేందుకు ఈనెల 15న మరోసారి కలుసుకోనున్నామని రెబల్ ఎంపీ జగదీష్ చంద్ర బర్మా బసునియా తెలిపారు. ప్రత్యేక పార్లమెంటరీ గ్రూపు ఏర్పాటుకు, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేకు మద్దతించేందుకు రెబల్ ఎంపీలు పట్టుదలగా ఉండగా, వారికి మద్దతిస్తున్న వారిలో బసునియా ఉన్నారు. ఆయన కూచ్ బెహర్ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పార్టీ ఎంపీలను ఫిరాయింపులకు కొందరు ప్రోత్సహిస్తున్నారంటూ టీఎంసీ ఎంపీ కీర్తి అజాద్ చేసిన ఆరోపణలను బసునియా తోసిపుచ్చారు. ఆయన అబద్ధలాకోరు అనీ, ఆ విధంగా చెప్పడం సరికాదని అన్నారు. తాము 19 మంది ఎంపీలమనీ, ఆయన కూడా ఒక ఎంపీయేనని, ఇలాంటి ఆరోపణలు చేయడం మంచిదికాదని చెప్పారు. తిరుగుబాటు ఎంపీలకు కకోలీ ఘోష్ దస్తిదార్ నాయకత్వం వహిస్తున్నారు. లోక్‌సభలోని 20 మంది టీఎంసీ ఎంపీలు ఎన్డీయేకు మద్దతిస్తున్నట్టుగా ఆమె ఇటీవల ప్రకటించారు. ఈ గ్రూపులో శతాబ్దీ రాయ్, యూసుఫ్ పఠాన్, సయోనీ ఘోష్, శత్రుఘ్నసిన్హా తదితర ఎంపీలు ఉన్నారు.

# హెచ్-1బీ వీసా ఫీజు పెంపు వ్యవహారం

## బోస్టన్ కోర్టు తీర్పుపై సవాల్ చేయనున్న న్యాయశాఖ

వాషింగ్టన్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):

హెచ్-1బీ వీసా ఫీజు విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అస్సలు వెనక్కి తగ్గేది లేదని తేల్చారు. వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ యంత్రాంగం తీసుకున్న నిర్ణయాన్ని అమెరికాలోని బోస్టన్ ఫెడరల్ కోర్టు ఇటీవల కొట్టివేసింది. ఈ తీర్పును సవాల్ చేసేందుకు అమెరికా న్యాయశాఖ చర్యలు చేపట్టింది. హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ గతేడాది సెప్టెంబరులో ట్రంప్ తీసుకొన్న నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయితే, దీన్ని యూఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో సహా పలు డెమోక్రటిక్ నేతలు ఉన్న రాష్ట్రాలు కోర్టులో సవాల్ చేశాయి. ఈ క్రమంలో బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టు ట్రంప్ నిర్ణయం చట్టవిరుద్ధమైనదని ప్రకటించింది. దీంతో పలు కంపెనీలకు ఊరట లభించనట్లయ్యింది. ఈ నేపథ్యంలోనే ఫెడరల్ కోర్టు తీర్పును అప్పీల్ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ అమెరికా న్యాయశాఖ నోటీసు దాఖలు చేసింది. ట్రంప్ యంత్రాంగం తాజా చర్యలతో ఈ అంశం మరికొన్ని నెలల పాటు న్యాయస్థానాల్లో మగ్గనుంది. దీంతో ఫీజు భారం నుంచి కంపెనీలకు పూర్తి మినహాయింపు దక్కనట్లేని భావిస్తున్నారు.

# ముడిచమురు సరఫరాలో అంతరాయం

## ఒక్కో వాహనానికి 200 లీటర్లకు మించి అమ్మరాదు

## పెట్రోల్ బంకులపై ఆంక్షలు విధించిన కేంద్రం

న్యూఢిల్లీ,జూన్12(హైదరాబాద్ మిర్రర్):

పశ్చిమాసియా పరిణామాలతో ముడిచమురు రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్ బంకుల నుంచి భారీ మొత్తంలో పెట్రోల్, డీజిల్ కొనుగోలుపై నిషేధం విధించింది. ఈ ఆంక్షలు 90 రోజుల వరకు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. ఒక వాహనానికి రోజుకు 200 లీటర్ల కంటే ఎక్కువ డీజిల్‌ను నింపవద్దని రిటైల్ అవుట్‌లెట్ల యాజమాన్యాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. సాధారణంగా బల్క్ ఇంధన ధరలు, రిటైల్ ధరల్లో చాలా వ్యత్యాసం ఉంటుంది. ముఖ్యంగా డీజిల్ ధర పెట్రోల్ బంకుల్లో లీటర్‌కు రూ.95.20గా ఉండగా.. బల్క్ ధర రూ.134.50 పలుకుతోంది. దీంతో ఇటీవల కొన్ని పరిశ్రమ వర్గాలకు చెందిన, వాణిజ్య వినియోగదారులు బల్క్ సప్లయ్ చైన్‌ల నుంచి కాకుండా పెట్రోల్ బంకుల నుంచి ఎక్కువ మొత్తంలో ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల కాలంలో కొన్ని బంకుల్లో పెట్రోల్, డీజిల్ విక్రయాలు అసాధారణ స్థాయిలో పెరిగినట్లు అధికారులు గుర్తించారు. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో రిటైల్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీన్ని అరికట్టేందుకు కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ తాజా ఆదేశాలిచ్చింది.పరిశ్రమ, వాణిజ్య అవసరాల కోసం వినియోగదారులు రిటైల్ పెట్రోల్ బంకుల్లో ఇంధనం కొనుగోలు చేయకుండా నిషేధం విధించింది. బల్క్ సప్లయ్ చైన్‌ల నుంచే వారు పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయాలని స్పష్టం చేసింది. అంతేగాక, పెట్రోల్ బంకుల వద్ద ఒక వాహనానికి లేదా ఒక కస్టమర్‌కు రోజుకు 200 లీటర్లకు మించి డీజిల్‌ను విక్రయించొద్దని ఆదేశించింది. ఈ డీజిల్‌ను పునర్విక్రయించకూడదని సూచించింది. ఈ ఆదేశాలు తొలుత 90 రోజుల వరకు అమల్లో ఉంటాయని, అవసరమైతే పరిస్థితిని బట్టి పొడిగిస్తామని పెట్రోలియం మంత్రిత్వశాఖ తమ ఉత్తర్వుల్లో వెల్లడించింది.

# ఆర్ఎస్ఎస్ చీఫ్ ప్రయాణిస్తున్న రైలుపై రాళ్లు

## ఇద్దరు నిందితులను

## అరెస్ట్ చేసిన పోలీసులు

న్యూఢిల్లీ,జూన్12(హైదరాబాద్ మిర్రర్):

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భాగవత్ ప్రయాణిస్తున్న రైలుపై రాళ్ల దాడి జరిగింది. ఈ దాడికి సంబంధించి ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. గురువారం రాత్రి మోహన్ భాగవత్ కాన్పూర్ నుంచి దిల్లీకి వెళ్తున్న శతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఫిరోజాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఈ రైలుపై రాళ్లు విసిరారు. దీంతో ఏసీ ఫస్ట్ క్లాస్ కోచ్‌లోని ఓ కిటికీ దెబ్బతింది. భాగవత్ కూడా ఇదే కోచ్‌లో ఉన్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటనలో ఆయనకు ఎలాంటి గాయాలు కాలేదని పోలీసులు ధ్రువీకరించారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలోనే సీసీటీవీ దృశ్యాలను పరిశీలించగా ముగ్గురు వ్యక్తులు కావాలనే రాళ్ల దాడికి పాల్పడినట్లు యూపీ పోలీసులు గుర్తించారు. ఆ ముగ్గురిలో ఇద్దరిని అరెస్టు చేసినట్లు తాజాగా పేర్కొన్నారు. మరో వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

# గంజాయితో పట్టుబడ్డ మోడల్ మిస్ హర్ష సన్నీ

## బ్యాంకాక్ నుంచి ముంబై రాగా పట్టివేత

ముంబై,జూన్12(హైదరాబాద్ మిర్రర్):

మోడలింగ్ రంగంలో రాణిస్తూ.. కేరళ అందాల పోటీల్లో పాల్గొన్న ఓ యువతి, ఒక్క రాత్రిలో డ్రగ్స్ స్మగ్లర్‌గా మారి జైలుపాలైంది. బ్యాంకాక్ నుంచి ముంబైకి రూ.11.82 కోట్ల విలువైన హై-క్వాలిటీ 'హైడ్రోపోనిక్ గంజాయి'ని స్మగ్లింగ్ చేస్తూ.. మాజీ 'మిసెస్ కేరళ' కంటెస్టెంట్ హర్ష సన్నీ (28) ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులకు అడ్డంగా దొరికిపోయింది. ఎయిర్ ఇండియా విమానం ద్వారా బ్యాంకాక్ నుంచి ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి హర్ష సన్నీ చేరుకుంది. లగేజీ క్లియరెన్స్ సమయంలో ఆమె ప్రవర్తన కాస్త అనుమానాస్పదంగా ఉండటాన్ని ఎయిర్ ఇంటెలిజెన్స్ యూనిట్, కస్టమ్స్ అధికారులు గమనించారు. ఆమెను పక్కకు పిలిచి, ఆమె వద్ద ఉన్న ట్రావెల్ బ్యాగ్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆ బ్యాగులో ప్యాక్ చేసిన 12 ప్లాస్టిక్ ప్యాకెట్లు కనిపించాయి. వాటిలో పచ్చటి పదార్థం ఉంది. వెంటనే అధికారులు 'ఎన్‌డిపిఎస్' కిట్‌తో కెమికల్ టెస్ట్ చేయగా, అది అత్యంత ఖరీదైన, నాణ్యమైన 'హైడ్రోపోనిక్ మారిజువానా' (గంజాయి) అని తేలింది. సాధారణ గంజాయితో పోలిస్తే ల్యాబ్‌లలో నియంత్రిత వాతావరణంలో పెంచే ఈ హైడ్రోపోనిక్ గంజాయికి మార్కెట్లో విపరీతమైన డిమాండ్, ధర ఉంటుంది. హర్ష సన్నీ వద్ద దొరికిన 11 కిలోల గంజాయి విలువ అంతర్జాతీయ బ్లాక్ మార్కెట్లో సుమారు రూ.11.82 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. దీంతో ఆమెపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. కోర్టు ఆమెకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది.

# ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ వివక్ష

## హెల్త్ కార్డులు ఇవ్వకుండా రాజకీయం- మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాసగౌడ్

హైదరాబాద్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):

ప్రభుత్వ ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఉద్యోగులకు తక్కువ చేసి చూస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కార్పొరేషన్ మాజీ చైర్మన్ జి .దేవీప్రసాద్, టీఎన్జీవో అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ మొండి వైఖరి వల్ల తెలంగాణలో 10 నుంచి 15 లక్షల కుటుంబాల ఉద్యోగులు, పెన్షన్ దారులు ఆందోళనలో ఉన్నారని ఆరోపించారు. హెల్త్ కార్డ్స్ ఇవ్వకుండా ప్రభుత్వం జాప్యం చేస్తుందని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర యేండ్లలో ఇంతవరకు ఉద్యోగులకు, పెన్షన్ దారులకు హెల్త్ కార్డ్స్ ఇవ్వలేదని ఆరోపించారు.కాంట్రాక్టు ఉద్యోగులకు సకాలంలో జీతాలు రావడం లేదని అన్నారు.హెల్త్ కార్డ్స్ ఇష్యూపై కమిటీ వేశారే తప్పా హెల్త్ కార్డ్స్ మాత్రం ఇవ్వడం లేదని పేర్కొన్నారు.కమిటీ ముఖ్యమంత్రి మాట వినడం లేదా? ముఖ్యమంత్రి మాట కమిటీ వినడం లేదా అర్థం కావడం లేదని విమర్శించారు. పీఆర్సీ 6 నెలల్లో క్లియర్ చేస్తామని చెప్పి ఇంతవరకు ఆ ఊసే లేదని అన్నారు.బీఆర్ఎస్ హయంలో ఉద్యోగులను కాపాడుకున్నా మని వెల్లడించారు. ఒక్కో ఉద్యోగి నుంచి నెలకు 2 వేల నుంచి 3 వేల వరకు డబ్బులు కట్ అవుతున్నాయి. ఉద్యోగి జీతం నుంచి డబ్బులు కట్ చేయమని ఈ ప్రభుత్వానికి చెప్పింది ఎవరని ప్రశ్నించారు. ఉద్యోగులను తక్కువ చేసి చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆరోగ్యం విషయంలో ఉద్యోగులు చనిపోతే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. జూన్ 1 నుంచి హెల్త్ కార్డ్స్ ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని విమర్శించారు. హెల్త్ కార్డ్స్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గందరగోళం సృష్టిస్తుందని దేవి ప్రసాద్ అన్నారు. ద్యోగి సమ్మతి లేకుండా జీతం కట్ చేయవద్దని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వినిపించుకోవడం లేదని తెలిపారు. కేసీఆర్ పరిపాలనలో అంగన్‌వాడీ వర్కర్స్ కు ఏ రాష్ట్రంలో లేని విధంగా జీతాలు ఇచ్చారని గుర్తు చేశారు.

## లారీ, కారు ఎదురెదురుగా ఢీ

### ప్రమాదంలో ఇద్దరు మృతి

### మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

**జనగామ,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

జనగామ జిల్లా లింగాలఘనపురం మండలంలోని నవాబుపేట వద్ద జనగామ-సూర్యాపేట జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఘటనలో మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేటకు చెందిన ఎండీ ఇమ్రాన్, ఎండీ సుభాని, హనుమకొండకు చెందిన మాజీద్, సమీర్, ఖమ్మం జిల్లాకు చెందిన ఎండీ నూర్ బంధుమిత్రులు కలసి మిర్యాలగూడలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని కారులో తిరిగి వస్తున్నారు. జనగామ వైపు నుంచి సూర్యాపేట వైపు ధాన్యం లోడుతో వెళ్తున్న లారీ, కారు నవాబుపేట గ్రామం ప్రధాన కూడలి మూలమలుపులో ఎదురెదురుగా ఢీకొన్నాయి. కారు అమాంతం లారీ కిందకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న సుభాని(30) ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. 108లో తరలిస్తుండగా ఇమ్రాన్(28) మృతి చెందాడు. మాజీద్, నూర్, సమీర్‌లను 108 సిబ్బంది జనగామ జిల్లా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులను వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బండి శ్రవణ్ కుమార్ తెలిపారు.

## నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలి

### రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్

**నిజామాబాద్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ తెలిపారు. నిజామాబాద్ నగరంలోని ఎరువులు, విత్తన దుకాణాల్లో రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలు దుకాణాలకు ఇతర రాష్ట్రాల నుంచి విత్తనాల సరఫరా జరుగుతున్నట్లు గుర్తించారు. నిషేధిత గడ్డిమందు విక్రయిస్తున్న కొందరు యజమానులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుబాటులో ఉన్న రకాలను బోర్డుపై రాయాలని ఆదేశించారు. ఎవరైనా ఎరువుల కొరతను సృష్టించినా, అధిక ధరలకు యూరియా అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు డీలర్ల వద్ద కొనుగోలు చేసే విత్తనాలు, ఎరువులకు సంబంధించిన రసీదులను విధిగా తీసుకోవాలని సూచించారు. వారి వెంట వ్యవసాయ అధికారులు ఉన్నారు.

## టీయూడబ్ల్యూజే కామారెడ్డి జిల్లా కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షుడిగా రజనీకాంత్, కార్యదర్శిగా తోట రాజేష్

**కామారెడ్డి,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

తెలంగాణ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) కామారెడ్డి జిల్లా కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. స్థానిక వరలక్ష్మి గార్డెన్లో నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్అలీ, కార్యదర్శి రాంనారాయణ, ఎన్నికల అధికారి లస్కర్ సత్యనారాయణ సమక్షంలో పదవీ ప్రమాణ స్వీకారం చేసింది. ఈ మేరకు అధ్యక్షుడిగా రజనీకాంత్, కార్యదర్శిగా తోట రాజేష్, కోశాధికారిగా ముదాం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా సయ్యద్ కౌనర్అలీ, ఎండీ అబీద్, ముదాం శంకర్ పటేల్ , యు.బాలయ్య, ఎండీ యూనస్, సహాయ కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, సాయిప్రసాద్, కే శ్రీనివాస్ రావు, యూ రామకృష్ణ, లక్ష్మినారాయణ, కార్యవర్గసభ్యులుగా శ్రీకాంత్, ఈ వెంకటేశ్వర్లు, ఇంజమూరి శ్రీనివాస్, కే గంగాధర్, జే బాలప్రకాష్, ఎండీ వాజీద్ అలీ, జీ శ్రీనివాస్, మేకల రవి, భవాని ఎన్నికయ్యారు. ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా పీ శ్రీనివాస్, కార్యదర్శిగా బీ సుధాకర్‌గౌడ్, కోశాధికారిగా జీ సత్య నారాయణగౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎంఏ మజీద్, సహాయ కార్యదర్శులుగా రామేశ్వరరావు, ఎన్ సాయిరాం, జే వీరయ్య, రవీందర్ గౌడ్, కార్యవర్గసభ్యులుగా అవునూరి ఆశన్న, ఎండీ రజాక్, పోచయ్య, గంగాధర్, బన్సీలాల్, దినకర్, ప్రవీణ్ కుమార్ ఎన్నికయ్యారు.

## గంజాయి తరలిస్తుండగా పట్టివేత

**నిజామాబాద్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

భీమ్‌గల్ మండలంలోని సంతోష్‌నగర్ తండా సమీపంలో ఎక్సైజ్ ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం శుక్రవారం దాడులు నిర్వహించి గంజాయిని పట్టుకుంది. భీమ్‌గల్ కు చెందిన షేక్ మజాస్ గంజాయి తరలిస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందానికి పట్టుబడ్డాడు. ఇతడి వద్ద నుండి గ్రా.100 ఎండు గంజాయి, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో గంజాయి సేవించే ముగ్గురు వ్యక్తులకు వారి తల్లిదండ్రుల సమక్షంలోనే గంజాయి దుష్ప్రభావాల గురించి స్థానిక ఎక్సైజ్ సీఐ పీ వేణుమాధవ్ రావు అవగాహన కల్పించారు. అనంతరం వారిని స్థానిక తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రీప్రైమరీ విద్యాపై అవగాహనా ర్యాలీ

**నిజామాబాద్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

బాన్సువాడ మండలంలోని దేశాయిపేట్, ఇబ్రహీంపేట్ గ్రామాలలో శుక్రవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో పూర్వప్రాథమిక విద్యపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మండల విద్యాధికారి నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ప్రీప్రైమరి విద్యావ్యవస్థను తీసుకొచ్చిందని అన్నారు. 4 సంవత్సరాలు దాటిన చిన్నారుల కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామ సర్పంచు భూనేకర్ జ్యోతి, ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్, నివేధిత, జాగృతి, ఉపాధ్యాయులు కుషాల్, నర్వ శ్రీనివాస్, మంద ప్రవీణ్, రామకృష్ణ, సంతోష్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపూర్‌లో 60 గొర్రెలు ఆకస్మిక మృతి

### కారణాలపై పశుసంవర్ధక శాఖ పరిశీలన

### అండగా ఉంటామన్న ఎమ్మెల్యే కాటిపల్లి

**కామారెడ్డి,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

బస్వాపూర్ గ్రామంలో 60 గొర్రెలు మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. మంగళవార రాత్రి 10 గొర్రెలు మృతి చెందగా గురువారం రాత్రి వరకు వాటి సంఖ్య 60కి చేరింది. మరో 20 గొర్రెల పరిస్థితి విషమంగా ఉంది. దీంతో సుమారు రూ..6 లక్షల వరకు నష్టం జరిగిందని బాధితుడు కందూరి సాయిలు విలపించారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.భరత్, భిక్కనూరు పశు వైద్యాధికారిణి డా.మౌనిక, జంగంపల్లి పశు వైద్యాధికారి డా.అనిల్‌రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి చికిత్స ప్రారంభించారు. ఇప్పటికే పోస్టుమార్టం నిర్వహించి నమూనాలను నిజామాబాద్ ల్యాబ్‌కు పంపించామని, అక్కడి నుంచి ఫోరెన్సిక్ నివేదిక కోసం హైదరాబాద్ పంపినట్లు అధికారులు తెలిపారు. ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదిక ఆధారంగా గొర్రెల మృతికి గల కారణాలు తెలుస్తాయని చెప్పారు. పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక ఆధారంగా అవయవాలు చెడిపోయాయని, ఏదైనా విషాహారం తినడంతో మృతి చెందినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. తహసీల్దార్ సునీత, సర్పంచి పద్మ ఘటనపై ఆరా తీశారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి బాధితుడు సాయిలుతో ఫోన్‌లో మాట్లాడి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. గ్రంథాలయ సంస్థ జిల్లా ఛైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ కూడా ఫోన్‌లో బాధితుడితో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## యూరియా కోసం రైతుల రాస్తారోకో

**కామారెడ్డి,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

యూరియా కోసం బీర్కూర్ మండల కేంద్రంలో అన్నదాతలు రాస్తారోకో చేశారు. యూరియా బస్తాల కోసం వివిధ గ్రామాలకు చెందిన రైతులు యాప్‌లో గురువారం సాయంత్రం బుక్ చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం 7 గంటలకు బీర్కుర్‌లోని గ్రోమోర్ కేంద్రానికి రైతులు యూరియా కోసం వచ్చారు. 7 గంటల నుంచి 11 గంటల వరకు దుకాణం తెరవకుండా యూరియా ఇవ్వకపోవడంతో ఆగ్రహించిన రైతులు బీర్కూర్ పోతంగల్ రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. యూరియా ఇవ్వకుండా సిబ్బంది కాలయాపన చేస్తున్నారంటూ ఆరోపించారు. పోలీసుల జోక్యంతో రాస్తారోకో విరమించారు.

## టిప్పర్ కిందపడి తల్లి మృతి

### కొడుకుకు తీవ్ర గాయాలు

**రంగారెడ్డి,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లి మృతి చెందగా.. కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కందుకూరు మండలం బేకరి కంచకు చెందిన భారతమ్మ (45), ఆమె కొడుకు అఖిల్(16)తో కలిసి ద్విచక్ర వాహనంపై ఆకుల మైలారంలోని ఆసుపత్రికి వెళ్లి తిరిగి వస్తున్నారు. దారిలో ఎదురుగా వచ్చే మరో టిప్పర్‌కు దారి వదలడానికి టిప్పర్ డ్రైవర్ బ్రేక్ వేశాడు. బైక్‌పై వచ్చిన తల్లి, కుమారుడు టిప్పర్ వెనుక భాగంలో బైక్‌ని ఆపారు. ఇది గమనించని డ్రైవర్ టిప్పర్‌ని వెనక్కి తోలాడు. ఈ క్రమంలో భారతమ్మ టిప్పర్ వెనుక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. అఖిల్ రెండు కాళ్లపై నుంచి టిప్పర్ చక్రం వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని హుటాహుటిన నగరంలోని ఆసుపత్రికి తరలించారు. అఖిల్ ఇటీవల పదో తరగతి పూర్తి చేశాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ చెప్పారు.

## సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి

### అర్హుల ఓట్లు తొలగకుండా జాగ్రత్త పడాలి

### కార్యకర్తలకు మంత్రి జూపల్లి సూచన

**కొల్లాపూర్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకిత భావంతో కృషి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సర్ కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ తరగతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటరు జాబితాల సవరణ పక్రియలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకమని, అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదుతో చేయాలన్నారు. తప్పులకు ఆస్కారం లేకుండా ఓటరు జాబితాను రూపొందించడంలో బీఎల్ఏలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారధులుగా పనిచేయాలన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహంలో మెగా శానిటైజేషన్

**ములుగు,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

జిల్లా కేంద్రమైన ములుగులోని షెడ్యూల్ వర్గానికి చెందిన ఓ బాలికల వసతి గృహంలో మంత్రి సీతక్క ఆధ్వర్యంలో 'మెగా శానిటేషన్ డ్రైవ్' చేపట్టారు. మరో రెండు రోజుల్లో పాఠశాలలు, వసతి గృహాలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులు విషపు పురుగులు, కీటకాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు సురక్షిత, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

## 25 నుంచి ఇంటింటి సర్వే గణన

### సర్ ప్రక్రియకు పార్టీలన్నీ సహకరించాలి

### రాజకీయ పార్టీల నేతలతో ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి

**హైదరాబాద్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

ఈ నెల 25 నుండి జరగబోయే ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారాలు అందజేసి సర్వే కార్యక్రమం సజావుగా జరిగేవిధంగా అన్ని రాజకీయ పార్టీలను తెలంగాణ ఎన్నికల కమిషనర్ సి. సుదర్శన్ రెడ్డి కోరారు. శుక్రవారం బి ఆర్ కె భవన్ లోని సిఇఓ కార్యాలయంలో ఎస్ఐఆర్ పక్రియపై అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన సిఇఓ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం అర్హులైన పౌరులను ఓటర్ల జాబితాలో చేర్చి, అనర్హులను తొలగించి స్వచ్ఛమైన ఓటరు జాబితాను తయారు చేసేందుకే ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని చేపట్టిందని, దీనికి అన్ని రాజకీయ పార్టీల వారు రాష్ట్రంలో సజావుగా నిర్వహించేందుకు తమ సహాయసహకారాలు అందజేయాలని సిఇఓ కోరారు. ఎస్ఐఆర్ పక్రియలో భాగంగా ఈనెల 25 నుండి జులై 24 వరకు ఇంటింటి సర్వే గణన ప్రారంభం కానునందున బిఎల్ఓలు తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను అందిస్తారని, వీటిని పూరించే విషయంలో రాజకీయ పార్టీలు వారి బిఎల్ఎ ద్వారా సరైన విధంగా ఎన్యుమరేషన్ పక్రియను పూర్తి చేసేందుకు సహకారాలను అందించాలని, ఇందుకు సంబంధించి బిఎల్ఎలకు తగిన అవగాహన కల్పించాలని, ఎస్ఐఆర్ పై ప్రజలకు ఎలాంటి అపోహలు, అనుమానాలు కలుగకుండా ప్రజలకు తమవంతు బాధ్యతగా ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశంపై అవగాహన కల్పించాలని సూచించారు. సర్వే జరిగే సమయంలో ఎలాంటి శాంతిభద్రతల సమస్య తెలెత్తకుండా సహకరించాలని కోరారు.

## హైదరాబాద్‌లో ప్రతికూల వాతావరణం

### సిఎం రేవంత్ ప్రయాణిస్తున్న

### ఇండిగో బెంగుళూరుకు మళ్లింపు

**హైదరాబాద్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

హైదరాబాద్‌లో భారీ వర్షం, ఈదురుగాలుల కారణంగా ఏర్పడ్డ ప్రతికూల వాతావరణంతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్న విమానాన్ని దారి మళ్లించారు. హైదరాబాద్‌లో ప్రతికూల వాతావరణం కారణంగా దిల్లీ నుంచి శంషాబాద్ వస్తున్న విమానాన్ని బెంగళూరుకు డైవర్ట్ చేశారు. రేవంత్‌రెడ్డి సాయంత్రం 6.30 గంటలకు దిల్లీ నుంచి ఇండిగో విమానంలో బయలుదేరారు. హైదరాబాద్‌లో వర్షం కారణంగా ప్రతికూల పరిస్థితులు ఏర్పడటంతో విమానాన్ని బెంగళూరుకు మళ్లించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. చందానగర్, మియాపూర్, జేఎన్టీయూ, కేపీహెచ్‌బీ, జీడిమెట్ల, సనత్‌నగర్, అమీర్‌పేట, బోరబండ, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, నాంపల్లి, అబిడ్స్, కోఠి, బషీర్‌బాగ్, నారాయణగూడ ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. పలుచోట్ల ఈదురుగాలులు వీస్తున్నాయి.పలుచోట్ల ఈదురుగాలులు వీస్తున్నాయి. వర్షానికి ప్రధాన రహదారిపైకి భారీగా వరదనీరు చేరుతోంది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది.

## చిన్నారితో కలిసి భవనంపై నుంచి దూకిన యువతి

### తల్లి మృతి..

### చిన్నారికి తీవ్రంగా గాయాలు

**హైదరాబాద్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

హైదరాబాద్ నగరంలోని మియాపూర్ పీఎస్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. చిన్నారితో కలిసి ఆరో అంతస్తు నుంచి దూకి మహిళ మృతిచెందింది. మయూరినగర్‌లో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈషా సాహూ (37) అనే మహిళ ఆరు నెలల కుమార్తెను తీసుకుని అపార్ట్‌మెంట్ ఆరో అంతస్తు నుంచి కిందికి దూకేసింది. ఈ ఘటనలో ఈషా అక్కడికక్కడే మృతిచెందగా.. చిన్నారికి స్వల్పగాయాలయ్యాయి. చిన్నారిని స్థానికులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రెండో బిడ్డ జన్మించిన తర్వాత ఈషా తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నగర జిమ్‌లలో స్టెరాయిడ్స్ వినియోగం

### యువతను పక్కదారి పట్టిస్తున్న ట్రైనర్లు

### కఠిన చర్యలు తీసుకోవాలని సిపికి రాజాసింగ్ లేఖ

**హైదరాబాద్,జూన్12(హైదరాబాద్ మిర్రర్):**

మహానగరంలోని జిమ్‌లలో అక్రమంగా స్టెరాయిడ్ ఇంజెక్షన్ల విక్రయంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని కట్టడి చేయడానికి చర్యలు తీసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నగర సీపీకి ఎమ్మెల్యే రాజా సింగ్ శుక్రవారం బహిరంగ లేఖ రాశారు. త్వరగా కండలు పెంచుకోవాలని యువతను కొందరు ట్రైనర్లు, కోచ్‌లు ప్రోత్సహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యుల పర్యవేక్షణ లేకుండా ఈ ఇంజెక్షన్ల వినియోగం ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమన్నారు. ఇలాంటి జిమ్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నగర సీపీని గోషామహల్ ఎమ్మెల్యే కోరారు. జిమ్‌లలో అనాబాలిక్ స్టెరాయిడ్ ఇంజెక్షన్ల అక్రమ విక్రయం, వినియోగం వేగంగా పెరుగుతోందని రాసిన లేఖలో ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. ఇది యువత ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతోందని తెలిపారు. స్టెరాయిడ్‌ల వాడకం వల్ల గుండె, కాలేయం, హార్మోన్ల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కొందరు జిమ్ నిర్వాహకులు, ట్రైనర్లు అక్రమంగా ఈ ఇంజెక్షన్ల సరఫరాలో పాల్గొంటున్నారనే ఆరోపణలు ఉన్నాయని నగర పోలీస్ కమిషనర్ దృష్టికి ఎమ్మెల్యే రాజాసింగ్ ఈ లేఖ ద్వారా తీసుకెళ్లారు. నగరంలోని జిమ్‌లపై పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించాలని సీపీకి గోషా మహల్ ఎమ్మెల్యే సూచించారు. స్టెరాయిడ్ ఇంజెక్షన్ల సరఫరా, పంపిణీ చేస్తున్న వారిని గుర్తించాలన్నారు. ఈ తరహా చర్యలకు పాల్పడే నిందితులపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. యువతకు స్టెరాయిడ్‌ల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. అక్రమ స్టెరాయిడ్ మాఫియాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సీపీని ఎమ్మెల్యే రాజా సింగ్ కోరారు. యువత ఆరోగ్యాన్ని కాపాడేందుకు కఠిన చర్యలు అవసరమని ఆ లేఖలో సీపీ సజ్జనార్‌కు ఎమ్మెల్యే రాజా సింగ్ తెలిపారు.

# పూరీ మార్క్... స్లమ్ డాగ్ టీజర్



డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్-ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'స్లమ్‌డాగ్ -33 టెంపుల్ రోడ్' ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచేసింది. ఇటీవలే విడుదలైన ఈ సినిమా టీజర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ రాగా, తాజాగా చిత్రయూనిట్ ఈ టీజర్ వెనుక ఉన్న కష్టాన్ని, షూటింగ్ ఆసక్తికర విశేషాలను చూపిస్తూ ఒక పవర్‌ఫుల్ 'టీజర్ మేకింగ్ వీడియో'ను విడుదల చేసింది. ఈ మేకింగ్ వీడియోలో దర్శకుడు పూరి జగన్నాథ్ తనదైన మార్క్ స్టైల్‌లో సీన్లను ఎంత అద్భుతంగా డిజైన్ చేశారో స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా విజయ్ సేతుపతి ఒక యాచకుడి పాత్రలో విలక్షణమైన గెటప్, విభిన్నమైన డైలాగ్ డెలివరీ, మరియు యాక్షన్ సీక్వెన్స్ కోసం పడిన శ్రమ ఈ వీడియోలో ప్రధాన హైలైట్‌గా నిలిచింది. ఈ చిత్రం సమాజంలో మనం చూసే యాచకుల వెనుక ఉండే కొన్ని నిజమైన సంఘటనలు మరియు బలమైన ఎమోషన్స్ ఆధారంగా తెరకెక్కుతోందని పూరి జగన్నాథ్ వివరించారు. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ నటి టబు ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తుండగా, హీరోయిన్‌గా సంయుక్త.. కన్నడ నటుడు దునియా విజయ్ విలన్ రోల్‌లో కనిపించ బోతున్నారు.

# మాటే పాటయితే..సింగీతం తరహా మూవీ

## సింగ్ గీతంతో కొత్తగా ఆలోచించిన దర్శకుడు




94ఏండ్ల వయసులో సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించిన ఫాంటసీ కామెడీ మ్యూజికల్ ఫిల్మ్ 'సింగ్ గీతం'. మాటల్లేకుండా 'పుష్పక విమానం' వంటి గొప్ప క్లాసిక్‌ని తెరకెక్కించిన సింగీతం.. 'మాటలే పాటలైతే' అని కాన్సెప్ట్‌తో ఈ సినిమా రూపొందించారని తెలియగానే, ప్రేక్షకుల్లో ఈ సినిమాపై ఆసక్తి మొదలైంది. పైగా ప్రతిష్టాత్మక వైజయంతీ మూవీస్, స్వప్న సినిమాస్ ఈ చిత్రాన్ని నిర్మించడం, సింగీతం విజన్‌కి నాగ్ అశ్విన్ మేకింగ్ తోడవ్వడంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. కథలోకి వెళితే..ప్పుడే జైలు నుంచి విడుదలైన ప్రతాప్(ఆయాన్) తన తండ్రి తన పేరు రాసిన ఆస్తిని దక్కించుకునేందుకు అగ్రిమెంట్ పేపర్లను తీసుకొని కుబేరపురం గ్రామానికి వెళ్తాడు. అదో మిస్టీరియస్ విలేజ్. అక్కడ ఓ కొండ ఉంటుంది. ఆ కొండలో కుబేరుడి గుహ కూడా ఉంటుంది. ఆ ప్రాంత జనం కుబేరుడ్ని పూజిస్తుంటారు. ఎడారిని తలపించేలా ఉన్న ఆ ఊరిలో ఒకేఒక భారీ వృక్షం ఉంటుంది. ఆ చెట్టంటే ప్రాణం ఇచ్చే గౌరీ(అహల్య)ని కలుసుకుంటాడు ప్రతాప్. ఆమె ద్వారా సెల్ఫిష్ మైనింగ్ బిజినెస్ విమెన్ రేణు(షాలిని)ని కలుస్తాడు. ఆ ప్రాంతమంతా బంగారు గని అని రేణు మాటల ద్వారా తనకు అర్థమవుతుంది. రేణు, ఆమె తండ్రి(బెనర్జీ) ఇద్దరూ కలిసి తన పేరున్న స్థలంలో కూడా మైనింగ్ జరిపి, అక్కడున్న బంగారాన్ని కూడా దోచుకోవాలని చూస్తున్నారనే విషయం ప్రతాప్‌కి తెలుస్తుంది. ఉన్నట్టుండి భాగస్తుడైన ప్రతాప్ రావడంతో, చేసేది లేక రేణు, రేణు తండ్రి తమ వ్యాపారంలో ప్రతాప్‌ని కూడా భాగస్తుడిగా చేర్చుకుంటారు. అప్పటికే ఆ ప్రాంతం అంతా మైనింగ్ జరిపేసి ఉంటుంది. ఒక్క వృక్షం ఉన్న ప్లేస్‌లో మాత్రం మైనింగ్ జరిగి ఉండదు. దాంతో అక్కడ మైనింగ్ చేద్దామని ప్రతాప్ సూచించడంతో, అహల్య వద్దని వారిస్తున్నా, ఆ భారీ వృక్షాన్ని కూలగొడతారు. దీంతో గౌరీ తీవ్ర మనస్తానికి గురవుతుంది. ఆ బాధలోనే అనుకోకుండా కుబేర గుహలోకి వెళ్తుంది. ఊహించని విధంగా ఆ ఊరి జనమందరికీ మాట కాస్తా పాటై కూర్చుంటుంది. అందరూ నిజాలు చెప్పేస్తుంటారు. మాటను పాటలా పాడుతూ అంతా విచిత్రంగా, విడ్డూరంగా ఫీలవుతుంటారు? ఆ జనానికి మళ్లీ మాట ఎలా వచ్చింది? కుబేరుడి శాపం వల్ల ఆ ప్రాంతంలో ఎలాంటి పరిణామాలు తలెత్తాయి? అనేది మిగతా కథ. సింగీతం శ్రీనివాసరావు అంటేనే ఓ ప్రయోగశాల. మాటే పాటైతే అంటూ మరో కొత్త ప్రయోగానికి తెర లేపుతూ చేసిన ప్రయత్నమే ఈ సినిమా. ఇది అన్ని సినిమాల్లాంటి సినిమా కాదు. నాగ్ అశ్విన్ చెప్పినట్టు ఇలాంటి సినిమాను ప్రపంచం నిజంగానే చూడలేదు. అది నిజంగా వందశాతం నిజం. అసలు ఇలాంటి ఆలోచన రావడమే నిజంగా గొప్ప విషయం. ఈ విభిన్నమైన కథ ద్వారా చాలా గొప్ప విషయాలను స్పృశించారు సింగీతం. పచ్చని చెట్టు బంగారం కంటే మిన్న అనే సందేశం ఈ సినిమాతో ఆయనిచ్చారు. పర్యావరణం గొప్ప తనాన్ని తెలిపేలా ఈ సినిమా తీశారు. సింగీతం విజన్‌ని, తెరపైకి తెచ్చేందుకు నాగ్ అశ్విన్ పడిన కష్టం అణువణువునా కనిపించింది. ఈ ప్రయోగం జనానికి ఎక్కితే, ఇది కచ్చితంగా మరో గొప్ప ప్రయత్నం అవుతుందని చెప్పక తప్పదు.
. ప్రయోగాత్మక చిత్రాలు ఇష్టపడే వాళ్లకు 'సింగ్ గీతం' కచ్చితంగా కొత్త అనుభూతిని ఇస్తుంది.

# నానీ మూవీలో రుక్మిణీ వసంత్

సప్త సాగరాలు దాటి', 'కాంతార 2' లాంటి విజయవంతమైన చిత్రాలతో దక్షిణాదిలోనే కాక ఉత్తరాదిలోనూ మంచి గుర్తింపు తెచ్చుకుంది నటి రుక్మిణీ వసంత్. ప్రస్తుతం ఆమె చేతుల్లో యశ్ 'టాక్సిక్', ఎన్టీఆర్ 'డ్రాగన్' లాంటి భారీ చిత్రాలున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడామె తెలుగులో మరో కొత్త కబురు వినిపించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. కథానాయకుడు నాని సొంత నిర్మాణ సంస్థ వాల్‌పోస్టర్ సినిమా పతాకంపై నిర్మించనున్న ఓ కొత్త చిత్రం కోసం ఆమెను నాయికగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీన్ని 'దండోరా' ఫేమ్ మురళీకాంత్ తెరకెక్కించనున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన పూర్వ నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. ప్రధాన నటుడు ఖరారు కాగానే ఈ సినిమాని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉదని సమాచారం.







# మా ఇంటి బంగారం

## సమంత కోసం వెయిటింగ్

మా ఇంటి బంగారం' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతోంది నటి సమంత. ఆమె ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాని నందినీ రెడ్డి తెరకెక్కించారు. ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై రాజ్ నిడిమోరు, సమంత, హిమాంక్ దువ్వూరు నిర్మించారు. దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఈ నెల 19న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఇది సెన్సార్ పనులు పూర్తి చేసుకుని యూఏ సర్టిఫికెట్‌ను అందుకుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం సామాజిక మాధ్యమాల ద్వారా ప్రకటించింది. 'కుటుంబ భావోద్వేగాలతో నిండిన యాక్షన్ చిత్రమిది. ప్రేక్షకులు పెట్టే డబ్బులకు.. వెచ్చించే సమయానికి.. అన్నింటికీ న్యాయం చేసేలా ఉంటుంది' అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: సంతోష్ నారాయణన్, ఛాయాగ్రహణం: ఓం ప్రకాశ్.

# జైలర్-2లో గెస్ట్ పాత్రలో హృతిక్ ?



సూపర్‌స్టార్ రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్-ఇండియా యాక్షన్ డ్రామా 'జైలర్ 2'. దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కి సంబంధించి ఒక అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. ఈ సినిమాలో మొదట బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ అతిథి పాత్రలో కనిపించబోతున్నాడని గతంలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగినప్పటికీ, తాజా సమాచారం ప్రకారం బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ఈ సినిమాలో ఒక పవర్‌ఫుల్ అండ్ ఇంటెన్స్ కామియో రోల్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. గతంలో రజినీకాంత్, హృతిక్ రోషన్ కలిసి నటించిన 'భగవాన్ దాదా' (1986) చిత్రం తర్వాత, దాదాపు 40 సంవత్సరాల అనంతరం వీరిద్దరూ కలిసి మళ్లీ ఒకే స్క్రీన్‌పై కనిపించబోతున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్‌కి సంబంధించిన కొన్ని కీలకమైన సన్నివేశాలను జూన్ 22, 23 తేదీల్లో చెన్నైలో ప్రత్యేకంగా వేసిన సెట్స్‌లో భారీ ఎత్తున చిత్రీకరించనున్నట్లు ఇండస్ట్రీ టాక్. ఈ మైండ్ బ్లోయింగ్ క్రేజీ అప్‌డేట్ ఇటు సౌత్ ఇండస్ట్రీతో పాటు అటు నార్త్ ప్రేక్షకుల్లోనూ సినిమాపై ఉన్న అంచనాలను ఒక్కసారిగా స్కై హైకి తీసుకెళ్లింది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, ఎస్.జె.సూర్య, మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, సీనియర్ నటి రమ్యకృష్ణ, మిర్నా మీనన్, హాస్య నటుడు యోగి బాబు వంటి భారీ తారాగణం నటిస్తున్నారు. రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తుండగా, ఈ ఏడాది చివర్లోనే ఈ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# కిరణ్ అబ్బవరం కెఎ 13

## సొంత బ్యానర్‌పై దర్శకత్వ బాధ్యతలు

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం తన కెరీర్‌లో సరికొత్త అడుగు వేస్తూ, సరికొత్త ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించారు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న 13వ చిత్రానికి 'కెఎ13' అనే వర్కింగ్ టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమాకు సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ శనివారం నుంచి అధికారికంగా ప్రారంభం కాబోతున్నట్లు చిత్ర బృందం ఒక ఆసక్తికరమైన పోస్టర్ ద్వారా ప్రకటించింది. అయితే ఈ చిత్రానికి ఒక ప్రత్యేకత ఉంది. కిరణ్ అబ్బవరం కేవలం హీరోగానే కాకుండా, ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలను కూడా స్వయంగా ఆయనే చేపట్టడం విశేషం. దర్శకుడిగా ఆయనకు ఇది సరికొత్త ప్రయాణం కానుంది. జాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై సుధాకర్ చాగంటి ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఒక లాడ్జ లేదా హోటల్ రిసెప్షన్ డెస్క్‌పై ఉండే బెల్‌ను నొక్కుతున్నట్లుగా ఉన్న ఈ చిత్ర అనౌన్స్‌మెంట్ పోస్టర్ చూస్తుంటే, కిరణ్ అబ్బవరం ఈసారి ఒక విభిన్నమైన కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సస్పెన్స్ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు స్పష్టమవుతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన పూర్తి వివరాలు, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు.




Printed, published and edited by Makam Gangadhar H. No. 11-5-565, Bhagyalaxmi Towers, Venkateswara Colony, saroornagar, Ranga Reddy Dist. 500 035. T. GOwened by Makam Gangadhar and Printed at Ratna Graphics, H. No. 2-3-703/7, Tirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500013 T. G.H. No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Rangareddy Dist. 500 035. T. G. Editor & Managing Director : Makam Gangadhar +919393446188, PRGI No. TGTEL/2026/A1889